జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 9 అక్టోబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 80 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967



# 'యువ వికాసం' రూ. లక్షలోపే!

రాయితీని రూ. 4 లక్షల నుంచి రూ. లక్షకు కుదిస్తూ ప్రభుత్వం నిర్ణయం

సుమారు 15 లక్షల మంది నిరుద్యోగ దరఖాస్తుదారులకు నిరాశ.. రూ. వెయ్యి కోట్ల మేర రాయితీ నిధులు అందించే అవకాశం



హైదరాబాద్: రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న అత్యధిక శాతం మంది నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర నిరాశకు గురిచేసింది. కేవలం రూ. లక్ష వరకు ఉన్న యూనిట్లకు మాత్రమే రాయితీ ఇస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇటీవల అధికారులతో నిర్వహించిన ఓ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ మేరకు దరఖాస్తులను విభజించి అర్హతలు, దరఖాస్తుల సంఖ్య, నిధుల ఆవశ్యకత తదితర అంశాలతో కూడిన ప్రతిపాదనలను సమర్పించాలని అధికారులను ఆయన ఆదేశించడంతో... వివిధ కార్పొరేషన్ల ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించారు. నవంబర్ 19 నుంచి లబ్ధిదారులకు రాయితీ అందిస్తామని భట్టి ప్రకటించడంతో అర్హుల జాబితాలను సిద్ధం చేసేందుకు క్షేత్రస్థాయి యంత్రాంగం సైతం సిద్ధమవుతోంది. అయితే ప్రభుత్వం నిర్ణయించిన విధంగా దరఖాస్తులను విభజిస్తే మొత్తం దరఖాస్తుల్లో అతితక్కువ మందికే లబ్ధి కలిగే అవకాశం ఉంది. మొత్తం దరఖాస్తుల్లో కనీసం 10 శాతం మందికి కూడా అర్హత లభించే పరిస్థితి లేకపోవడంతో ఆర్జీదారుల్లో దాదాపు 90 శాతం మంది తీవ్ర నిరాశకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద గతేడాది మార్చిలో ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ చేపట్టింది. మూడు వారాలపాటు గడువు ఇవ్వడంతో మొత్తం 16,23,764 మంది దరఖాస్తులు సమరి?పంచారు. ఈ దరఖాస్తులను నాలుగు కేటగిరీల్లో ప్రభుత్వం స్వీకరించింది. రూ. 50 వేలలోపు ఉన్న యూనిట్‌ను కేటగిరీ--1గా, రూ. లక్ష లోపు ఉంటే కేటగిరీ--2, రూ. 2 లక్షల లోపు కేటగిరీ--3, రూ. 4 లక్షల్లోపు ఉన్న యూనిట్లను కేటగిరీ--4గా విభజించింది. స్వయం ఉపాధి కింద కొత్తగా యూనిట్లు ఏర్పాటుచేయాలంటే కనీసం రూ.లక్షన్నర నుంచి రూ. 4 లక్షలు అవసరమనేది నిరుద్యోగుల అంచనా. దీంతో కేటగిరీ--3, కేటగిరీ--4లోనే పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు దరఖాస్తులు సమర్పించారు.

# చేతికొచ్చే పంటకు కరెంటు కష్టాలు..!



విద్యుత్ కోతలతో వాడిపోతున్న పంటలు -రోడ్డెక్కిన అన్నదాతలు

కేరెల్లిలో వందలాది రైతుల ఆందోళన..!

వికారాబాద్- తాండూర్ ప్రధాన రహదారి దిగ్బంధం

కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు.. రైతులకు ఎమ్మార్పీఎస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మద్దతు

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలి



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మణికొండలో బుల్కాపూర్ నాలా పనులను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ మణికొండ లోని బుల్కాపూర్ నాలా పై సుమారు రూ. 100 కోట్ల భారీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి, నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ అధికారులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలా పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. అభివృద్ధి పనులలో నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని నాణ్యత లోపాలు కనిపిస్తే చర్యలు తప్పవు అన్నారు.

# షాపర్స్ స్టాప్ పరిసరాల్లో రోడ్డు ఆక్రమణల తొలగింపు

ట్రాఫిక్ రాకపోకలకు ఆటంకాలు తొలగింపు.. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన పోలీసులు

**బోయిన్ పల్లి, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్--× డీసీపీ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షాపర్స్ స్టాప్ పరిసర ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ట్రాఫిక్ రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న అక్రమ రోడ్డు ఆక్రమణలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో తొలగించారు.ఆక్రమణలను తొలగించడంతో రహదారిపై అందుబాటులో ఉన్న స్థలం ఖాళీ కావడంతో వాహనాల రాకపోకలకు మరింత సౌకర్యం ఏర్పడింది.గతంలో ఆక్రమణల కారణంగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నెమ్మదిగా సాగుతూ రద్దీ ఏర్పడేదని, ఆక్రమణల తొలగింపు అనంతరం ట్రాఫిక్ ప్రవాహం మెరుగుపడి వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు



# షాద్‌నగర్‌కు స్పోర్ట్స్ యూనివర్సిటీతో కొత్త ఆశలు

## క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలి

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు




**షాద్‌నగర్, అక్టోబర్ 8(ప్రజాజ్యోతి):** యువత క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ మినీ స్టేడియంలో స్థానిక క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయని ఎమ్మెల్యే అన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించి తమ ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**క్రీడా మౌలిక వసతుల కల్పనకు కృషి**

షాద్‌నగర్ నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. క్రీడా రంగానికి అవసరమైన నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని, క్రీడల అభివృద్ధి విషయంలో మాటలకే పరిమితం కాకుండా అవసరమైన చర్యలు చేపడతానని పేర్కొన్నారు.

**ఫ్యూచర్ సిటీలో స్పోర్ట్స్ యూనివర్సిటీ**

ఫ్యూచర్ సిటీలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు కానుందని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, యువ క్రీడాకారులు ఇప్పటి నుంచే క్రమశిక్షణతో సాధన చేసి తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విజేతకు రూ.70 వేలు.. రన్నరప్‌కు రూ.30 వేలు క్రికెట్ టోర్నమెంట్‌లో విజేత జట్టుకు రూ.70 వేల నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.30 వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, క్రీడా క్లబ్ నిర్వాహకులు, మేనేజ్‌మెంట్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం స్మశాన వాటికకు రూ.5 లక్షల నిధులు మంజూరు చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్

## రజిత వెంకటేష్ కు సన్మానించిన మసీదు కమిటీ సభ్యులు

**పరిగి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు నాయికొటి వాడ లోని ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం కోసం మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ రూ.5 లక్షల నిధులు మంజూరు చేశారు.ఈ సందర్భంగా స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు పరిగి మసీదు కమిటీ సదర్ అబ్దుల్ మోయిజ్, నాయబ్ సదర్ సమీ పటేల్, కమిటీ ముహ్మమద్ రఫీక్ తోపాటు 13వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తమ వినతిని సానుకూలంగా పరిశీలించి ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో స్మశాన వాటిక అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలకు సౌకర్యం కలుగుతుందని అన్నారు.ఀఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రియాజ్, కాలనీవాసులు, మసీదు కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# మహిళా లోకం కదిలింది.. ఇక ప్రభుత్వం కదలాల్సిందే

## ఐదో రోజుకు చేరిన సిద్ధాపూర్ రిలే నిరాహార దీక్ష..

## జీవో 641 రద్దు కోసం మహిళల సమరభేరి



**కొత్తూరు అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** డంపింగ్ యార్డు ఏర్పాటుకు సంబంధించిన జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్ధాపూర్ జేఏసీ చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఐదో రోజుకు చేరుకుంది. ఐదు రోజులుగా ప్రజలు దీక్ష చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. తాజాగా మహిళలు దీక్షా శిబిరానికి తరలిరావడంతో మహిళా లోకం కూడా ఉద్యమంలోకి కదిలింది.ఇంటిని నడిపే మహిళలు.. ఇప్పుడు తమ ఊరిని, తమ పిల్లల భవిష్యత్తును కాపాడుకునేందుకు రోడ్డెక్కారు. అయినా ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోంది? మహిళల ఆందోళన కూడా ప్రభుత్వానికి కనిపించడం లేదా అంటూ జేఏసీ నాయకులు నిలదీశారు.మహిళలు ముందుకు వచ్చారంటే సమస్య తీవ్రతను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని అన్నారు.ప్రజలు వద్దంటున్న డంపింగ్ యార్డును ఎందుకు బలవంతంగా తీసుకురావాలని చూస్తున్నారు.జీవో 641 రద్దు చేయడానికి ఇంకా ఎన్ని రోజులు దీక్షలు చేయాలి? అని ప్రశ్నించారు.జేఏసీ నాయకులు ఒడ్డె బాలయ్య,బిచ్యా నాయక్, నరేందర్ రెడ్డి, నగేష్ నాయక్,మాట్లాడుతూ.. ఇది రాజకీయ పోరాటం కాదు.. మన నేల కోసం, మన నీటి కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటం. యువతతో పాటు మహిళా లోకం కూడా కదిలింది. ఇక ప్రభుత్వం కదలాలి..జీవో 641 రద్దు చేయాలి" అని స్పష్టం చేశారు.ఈ దీక్షలో జేఏసీ కో కన్వీనర్ బిచ్యా నాయక్, నగేష్ నాయక్, మాజీ సర్పంచ్ తుల్చామ్మా, కుర్మిలమ్మ మహిళల సంఘాల అధ్యక్షులు, ఎలారం లేచామామ్మ,గోవిందమ్మా,సమినా ఖాన్,లోకిశ్వరి, లింగమ్మ, ఇందిరమ్మ, భూపతి పద్మ,యాచారం చంద్రమ్మ,గానోజ్ ఉమా చిట్టి,బాబురాజ్ నాయక్, మోహన్ నాయక్,మాజీ సర్పంచ్ వైఎం తాండ రమేష్, వార్డు సభ్యులు రమేష్ నాయక్,రాము నాయక్,రాజు నాయక్, నవీన్,నజీర్,చరణ్ సంగిభావం తెలిపిన జేఏసీ కో చైర్మన్ ఒడ్డె బాలయ్య, నరేందర్ రెడ్డి,ఎల్లారం రాజేందర్ రెడ్డి,శ్రీధర్ చారి,శివ తదితరులు దీక్షకు సంగిభావం తెలిపారు.

# వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి.



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 8 ప్రజాజ్యోతి:** 'స్వేచ్ఛా రథం'ను ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి. వెట్టిచాకిరీ (బాండెడ్ లేబర్) నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రస్థాయి 'స్వేచ్ఛా రథం' ప్రచార కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి గురువారం జెండా ఊపి ప్రారంభించారు. వెట్టిచాకిరీ బాధితులు, అసంఘటిత రంగ కార్మికులకు తమ హక్కులు, అందుబాటులో ఉన్న సహాయ మార్గాలపై అవగాహన కల్పించడంతో పాటు టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 080-69434343 ను విస్తృతంగా ప్రచారం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వెట్టిచాకిరీని పూర్తిగా నిరోధించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. వెట్టిచాకిరీకి సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి, బాధితులను గుర్తించడం, వారిని రక్షించడం, అవసరమైన సహాయం మరియు పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయం, ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు--క్వారీలు తదితర అసంఘటిత రంగాల్లో వెట్టిచాకిరీకి గురయ్యే అవకాశాలు ఉన్నందున, 'స్వేచ్ఛా రథం' ద్వారా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్మికులు తమ హక్కులపై అవగాహన పెంచుకుని, ఎలాంటి ఒత్తిడి, బెదిరింపులు లేదా శ్రమ దోపిడీ ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

అప్పులు, అడ్వాన్సులు, బెదిరింపులు, మోసం లేదా స్వేచ్ఛను హరించే విధంగా బలవంతంగా పని చేయించడం వెట్టిచాకిరీగా పరిగణించబడుతుందని, వెట్టిచాకిరీ చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. బాధితులను గుర్తించి, విముక్తి కల్పించి, పునరావాసం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు. 'స్వేచ్ఛా రథం' జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ కార్మికుల హక్కులు, వెట్టిచాకిరీని ఎలా గుర్తించాలి, ఎక్కడ ఫిర్యాదు చేయాలి, బాధితులకు ప్రభుత్వపరంగా లభించే సహాయం వంటి అంశాలపై అవగాహన కల్పించనుంది. 080-69434343 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించడం ద్వారా వెట్టిచాకిరీ ఘటనలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లికార్మిక శాఖ, పోలీసు/మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏహెచ్ టియు), జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఏ), మహిళా శిశు సంక్షేమ శాఖ (డబ్ల్యూసిడి)తో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఐఇసి ప్రచార సామగ్రి పంపిణీ, మీడియా మరియు సమాచార పౌర సంబంధాల శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో 'స్వేచ్ఛా రథం' ప్రచార కార్యక్రమం నిర్వహించబడుతోంది. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో సంబంధిత శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయనున్నారు.

# రాజకీయ స్వార్థం కోసం ఒక ఆడబిడ్డ జీవితంతో ఆడుకుంటారా?

## ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ కనుమరుగు అయ్యే రోజు వచ్చింది

## డిసిసి అధికార ప్రతినిధి బైరేక రమాకాంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 8 ప్రజాజ్యోతి: బీఆర్ఎస్ ఎమ్మెల్యే గత 10 ఏళ్ళు అధికారంలో ఉండి గాడిద పళ్ళు తోమారా అని డిసిసి అధికార ప్రతినిధి బైరక రమాకాంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత పాలకులు నియోజకవర్గంలో ఒక్క రూపాయి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. కానీ ఇప్పుడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేస్తూ, రోజుకు 18 గంటలు ప్రజల కోసం కష్టపడుతున్నారని కొనియాడారు. ఆయనకున్న ఆదరణ చూసి ఓర్వలేక, రాజకీయ మనుగడ కోసం ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు...ఆర్టీసీ బస్సులో మహాలక్ష్మి పథకం అమలు గురించి తెలుసుకోవడానికి, ఎమ్మెల్యే గారు స్వయంగా బస్సులో ప్రయాణిస్తూ.. కూతురు వయసున్న ఒక విద్యార్థినితో ఆప్యాయంగా మాట్లాడి ఉచిత బస్ అమలు తీరును, బస్సులలో మహిళలకు ఇంకా కావలసిన సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. కానీ ఆ వీడియోని వక్రీకరించి, సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పెయిడ్ బ్యాచ్ తప్పుడు ప్రచారం చేస్తోంది. మీ రాజకీయ స్వార్థం కోసం ఒక ఆడబిడ్డ జీవితంతో ఆడుకుంటారా? మీకు ఇంట్లో ఆడపడుచులు లేరా? అనే ప్రశ్నించారు. ఇలాంటి చీప్ ట్రిక్స్, మార్ఫింగ్ వీడియోలు, మల్ రెడ్డి రంగారెడ్డి దగ్గర సాగవు అని, రమాకాంత్ రెడ్డి హెచ్చరించారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిపై దుష్ప్రచారం తగదు

## ఆడపిల్లల గౌరవానికి భంగం కలిగేలా వ్యవహరించవద్దు

## సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిని ఉపేక్షించొద్దు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



మంచాల అక్టోబర్ 8 ప్రజాజ్యోతి: ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిని, ఏమాత్రం ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్ వద్ద సమావేశం ముగించుకొని బయలుదేరుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు పథకం గురించి మహిళల స్పందనను తెలుసుకోవడానికి ఆయన బస్సు ఎక్కారని, తన కూతురు లాంటి అమ్మాయితో చేయి పట్టుకొని ఆప్యాయతతో మాట్లాడితే సంస్కారం లేని నాయకులు, ఎమ్మెల్యే పైన సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే అభివృద్ధిపై ప్రశ్నించాలని రాజకీయ విమర్శ చేస్తే హుందాగా ఉండాలని, ఇట్లా ఆడపిల్లల గౌరవాలకు భంగం కలిగించేలా ఉండొద్దని హితవు పలికారు. ప్రతీ మహిళను తన తల్లిలా చెల్లిలా పలకరించే రంగారెడ్డి తన రాజకీయ జీవితంలో మహిళలకు అత్యంత ప్రధాన్యత ఇచ్చి గౌరవిస్తారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుంటే తట్టుకోలేని బిఆర్ఎస్ నాయకులు కుళ్ళుతో విమర్శించడానికి ఎలాంటి అవకాశాలు లేకపోవడంతో ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని, ఇలాంటి వారిని క్షమించి వదిలేస్తే సమాజానికి మంచిదికాదని, మరోసారి ఆడపిల్లల గౌరవానికి భంగం కలిగేలా సోషల్ మీడియాలో వక్రీకరణలు చేయకుండా కఠినంగా శిక్షించాలని అన్నారు.

# పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలి

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## నార్సింగి సర్కిల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమీక్ష సమావేశం



**రాజేంద్రనగర్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

గురువారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్-45 కార్యాలయంలో శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ, వివిధ శాఖల అధికారులతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక పరిధిలోని పెండింగ్ అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన మరియు ప్రజా సమస్యల సత్వర పరిష్కారంపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులతో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో పెండింగ్లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేలా సమన్వయంతో పని చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇంకా మిగిలి ఉన్న పనులు ఏమైనా ఉంటే వాటికి అంచనాలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, హెచ్ఎండబ్ల్యుఎస్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి, కథకుడు జింబో సాహిత్యంపై సమగ్ర సమీక్ష



**హైదరాబాద్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :** లామకాన్‌లో ప్రముఖ కవి, కథకుడు జింబో సాహిత్యంపై ప్రత్యేక సమీక్షా కార్యక్రమం నిర్వహించినట్లు డా.బి.నర్సింగరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జింబో సుమారు పది కథా సంకలనాలు, పది కవితా సంపుటాలతో పాటు తెలుగు భాషపై గ్రంథం రచించినట్లు కార్యక్రమ సమన్వయకర్త డా.సత్యనారాయణ తెలిపారు. బృహత్కథ, గాథాసప్తశతి వంటి ప్రాచీన సాహిత్య వారసత్వానికి పూర్వ కరీంనగర్ ప్రాంతంతో ఉన్న సంబంధాన్ని వివరించారు. జింబో తన రచనల్లో కోర్టు, న్యాయవ్యవస్థ అనుభవాలు, మానవ సంబంధాలు, బాల్యస్మృతులు, వేములవాడ అనుబంధాన్ని ప్రతిబింబించినట్లు వివరించారు. సాహిత్యాభిమానుల ప్రశ్నలకు జింబో సమాధానమిచ్చారు. నిర్వహకులను సాహిత్యాభిమానులు అభినందించారు.

# పెంపుడు జంతువులలో సాధారణ వ్యాధి పరిస్థితుల నిర్ధారణకు సైటాలజీపై పివిఎన్ఆర్ పశువైద్య కళాశాలలో శిక్షణ కార్యక్రమం

**రాజేంద్రనగర్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** పి.వి. నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ, రాజేంద్రనగర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్లోని వెటర్నరీ పాథాలజీ విభాగం ఆధ్వర్యంలో, తెలంగాణ స్టేట్ వెటర్నరీ కౌన్సిల్ ఆర్థిక సహకారంతో పెంపుడు జంతువులలో సాధారణ వ్యాధి పరిస్థితుల నిర్ధారణకు సైటాలజీపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 20 మంది ఫీల్డ్ వెటర్నరీ వైద్యులు పాల్గొంటున్నారు. కుక్కలు, పిల్లులు వంటి పెంపుడు జంతువులలో తరచుగా కనిపించే వివిధ వ్యాధి పరిస్థితులను సైటాలజీ ద్వారా త్వరితగతిన గుర్తించి, తగిన వైద్య నిర్ణయాలు తీసుకునేలా ఫీల్డ్ వెటర్నరీ వైద్యుల నైపుణ్యాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమానికి పి.వి. నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. జ్ఞాన ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ వెటర్నరీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారాయుడు మరియు పి.వి. నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ప్రొఫెసర్ ఉదయ కుమార్ అతిథులుగా పాల్గొన్నారు. కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్, రాజేంద్రనగర్ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డి. మాధురి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.



ప్రస్తుతం పెంపుడు జంతువులలో చర్మం, చర్మం కింద ఏర్పడే గడ్డలు, లింఫ్ నోడ్ల వాపు, ఇన్ఫ్లమేటరీ మరియు ఇన్ఫెక్షియస్ వ్యాధులు, వివిధ రకాల ట్యూమర్లు మరియు ఇతర పాథాలజికల్ పరిస్థితులు తరచుగా ఎదురవుతున్నాయి. ఇటువంటి సందర్భాల్లో ఫైన్ నీడిల్ ఆస్పిరేషన్ సైటాలజీ ఇంప్రెషన్ సైటాలజీ పద్ధతులు తక్కువ ఖర్చుతో, తక్కువ ఇన్వేసివ్ విధానంలో, తక్కువ సమయంలో ప్రాథమిక నిర్ధారణకు ఎంతో ఉపయోగపడతాయి. సైటాలజీ ద్వారా ఫీల్డ్ వెటర్నరీ వైద్యులు త్వరగా వ్యాధిని గుర్తించడం, తగిన చికిత్సను ప్రారంభించడం, తదుపరి పరీక్షలు అవసరమైన కేసులను గుర్తించడం, అనుమానాస్పద క్యాన్సర్ కేసులను సకాలంలో రిఫర్ చేయడం సాధ్యమవుతుంది. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో ఫీల్డ్ వెటర్నరీ వైద్యులకు ఈ శిక్షణ కార్యక్రమం



ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. శిక్షణలో సైటాలజికల్ నమూనాల సేకరణ, స్మియర్ తయారీ, స్టెయినింగ్ మైక్రోస్కోపిక్ పరీక్ష మరియు సాధారణ సైటాలజికల్ ప్యాటర్న్ గుర్తింపు, వివరణ వంటి అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు. దీనివల్ల ఫీల్డ్లో ఎదురయ్యే క్లినికల్ కేసులను ప్రయోగశాల ఆధారిత నిర్ధారణతో అనుసంధానం చేసి, మెరుగైన వైద్య నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం వెటర్నరీ వైద్యుల్లో పెంపొందుతుంది. డాక్టర్ రమ్య శిక్షణ సమన్వయకర్తగా వ్యవహరిస్తుండగా, డాక్టర్. సౌజన్య, డాక్టర్ జయశ్రీ మరియు డాక్టర్. వెంకటేష్ యాదవ్ కో–ఆర్డినేటర్లుగా మరియు రిసోర్స్ పర్సన్స్ వ్యవహరిస్తూ శిక్షణలో సాంకేతిక మరియు ప్రాక్టికల్ అంశాలను బోధించారు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మణికొండలో బుల్కాపూర్ నాలా పనులను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ మణికొండ లోని బుల్కాపూర్ నాలా పై సుమారు రూ. 100 కోట్ల భారీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి, నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ అధికారులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలా పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి



ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. అభివృద్ధి పనులలో నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని నాణ్యత లోపాలు కనిపిస్తే చర్యలు తప్పవు అన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను పరిశీలిస్తూ పనులు త్వరగా జరిగేలా చూడాలన్నారు.



ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ, నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కమిషనర్ లక్ష్మారెడ్డి,డిఇ, ఏఈ, అధికారులు, నాయకులు రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, కాలనీ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి

**వీబీజీ రామ్ పథకం కింద ఇంకుడు గుంతల నిర్మాణాలు**

**చౌడాపూర్ మండల ఇన్‌చార్జ్ ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి**

**చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 08 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో ప్రతి ఇంటికి తప్పనిసరిగా ఇంకుడు గుంత ఉండేలా చర్యలు చేపట్టాలని చౌడాపూర్ మండల ఇన్‌చార్జ్ ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి మరియు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వీబీజీ రామ్ పథకం కింద ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఒకే రోజు 60 ఇంకుడు గుంతల నమూనా ముగ్గులు వేయించి,ప్రజలకు ఇంకుడు గుంతల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. వర్షపు నీరు వృథాగా పోకుండా ఇంటి



వద్దే ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగకరమని ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత ఉండేలా గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి వర్షపు నీటిని



సంరక్షించడంతో పాటు కొత్తపల్లి గ్రామాన్ని నీటి సంరక్షణలో ఆదర్శంగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది కార్యదర్శి సురేందర్,జంబుల రఘు,జోగు కృష్ణయ్య,జోగు శ్రీనివాస్,పెంటల రమేష్,జంబల శ్రీనివాస్,పెంటల నర్సింలు మరియు మహిళలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాల రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

**అధ్వాన్నంగా మారిన రహదారితో ప్రజల అవస్థలు**

**బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చౌడాపూర్ బందయ్య**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** అక్టోబర్ 08 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలో గిరిజన జనాభా అధికంగా ఉన్న గ్రామపంచాయతీలు,గిరిజన తండాలు నేటికీ పూర్తిస్థాయి అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చౌడాపూర్ బందయ్య అన్నారు. మండల కేంద్రంలోని మైసమ్మ ఆలయం నుంచి గుబ్బడి తండా,ఇర్లవాక్ తండా,హరిహనాయక్ తండా మీదుగా జాగారం వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా అధ్వాన్నంగా మారిందని తెలిపారు. రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి,వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల ప్రజలు ప్రతిరోజూ మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారని,ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఎప్పుడు ప్రమాదానికి గురవుతామోనని భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లాల్సి వచ్చినప్పుడు కూడా రహదారి దుస్థితి



కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గిరిజన జనాభా అధికంగా ఉన్న గ్రామాలు, తండాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని బందయ్య అన్నారు. మైసమ్మ ఆలయం నుంచి గుబ్బడి తండా,ఇర్లవాక్ తండా,హరిహనాయక్ తండా మీదుగా జాగారం వరకు ఉన్న రహదారిని అధికారులు తక్షణమే



పరిశీలించి,నాణ్యమైన రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారి సమస్యను ఇకపై నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చౌడాపూర్ బందయ్య కోరారు.

# కాంగ్రెస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**తాండూరు అక్టోబర్ 8 ప్రజా జ్యోతి :–** తాండూర్ మండలం సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జగదీష్ తండ్రి సుభాష్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సంకిరెడ్డిపల్లి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి మృతిచెందిన సుభాష్ భౌతికకాయానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, సీనియర్ నాయకుడు ఉత్తమ్ చంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



బాల్ రెడ్డి,శామప్ప,యువ నాయకుడు జగదీష్, తదితరున్నారు.

# సివిల్ సర్వీసెస్ జాతీయ క్రీడలకు లీలా ఎంపిక



**బోయినపల్లి, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్‌లోని జింఖానా మైదానంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్, వివిధ క్రీడల పోటీల్లో బోయినపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు కె. లీలా ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్ జిల్లా తరపున లాంగ్ జంప్ విభాగంలో పాల్గొన్న ఆమె బంగారు పతకం సాధించి, ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో జరగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. లీలా సాధించిన విజయంపై బోయినపల్లి ప్రాంతానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ అందించడమే కాకుండా, తాను కూడా క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించడం అభినందనీయమన్నారు. లాంగ్ జంప్‌లో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని, లీలా విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

# ఘనంగా యాలాల మండల విస్తృత స్థాయి సమావేశం



**యాలాల్ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణం లోని ఎస్ వీ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన యాలాల మండల కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మట్లాడుతూ... గత ప్రభుత్వాలలో ఒక తెల్ల రేషన్ కార్డు కూడా ఎవరికి అందలేదన్నారు. . రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. 420 హామీలను దశలవారీగా పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. మండల పరిధిలో కాంగ్రెస్ బలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ అనిల్ కుమార్, సర్ కన్వీనర్ కరణం పురుషోత్తమరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు శ్రీధర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళి గౌడ్, మాజీ మండల అధ్యక్షులు భీమయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు శివయ్య, ఉప సర్పంచులసంఘం ఉపాధ్యక్షులు వెంకటయ్య, ఏఎంసి డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డిమండల యూత్ అధ్యక్షులు వీరేశం, సీనియర్ నాయకులు హనుమంతు, మాజీ సర్పంచ్ బసవరాజ్, చంద్రశేఖర్ గౌడ్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఐక్యంగా ఉద్యమించాలి.**

**యాలాల్ అక్టోబర్ 8 ప్రజాజ్యోతి** యాలాల్ : ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆశా వర్కర్లకు జ×ుఖ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్, యు. బుగ్గప్ప లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆశా వర్కర్లతో మాట్లాడుతూ,



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం, వేతన భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, పెరుగుతున్న పనిభారానికి అనుగుణంగా పారితోషికం పెంపు వంటి న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకుండా కేవలం హామీలతో కాలయాపన చేయడం సరికాదని, దేశవ్యాప్తంగా ఆశా వర్కర్లు ఐక్యంగా పోరాడితేనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆశా వర్కర్ల పోరాటానికి కార్మిక, ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం ఆశ వర్కర్ పాల్గొన్నారు..

# చెన్గేష్పూర్ సర్పంచ్ కు ఘన సన్మానం

**టీబీ రహిత గ్రామంగా ఎంపిక**



**తాండూరు అక్టోబర్ 8 ప్రజా జ్యోతి :–** తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్ ఘన సన్మానం లభించింది. గురువారం రోజు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్, టిబి జిల్లా ఇంచార్జ్ అధికారిణి డాక్టర్ విద్యా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో టీబీ వ్యాధి బారిన పడిన వారి వివరాలు పరిశీలిస్తే ఈ గ్రామంలో టీవీ వ్యాధి ఒక్కరికి కూడా సోకలేదని చెప్పారు. దీంతో జిల్లా వైద్య విధాన పరిషత్ ద్వారా టీబి రహిత గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. గ్రామంలో సర్పంచ్ నేతృత్వంలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# షాపర్స్ స్టాప్ పరిసరాల్లో రోడ్డు ఆక్రమణల తొలగింపు

**ట్రాఫిక్ రాకపోకలకు ఆటంకాలు తొలగింపు..**
**ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన పోలీసులు**

**బోయిన్ పల్లి, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్--× డీసీపీ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షాపర్స్ స్టాప్ పరిసర ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ట్రాఫిక్ రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న అక్రమ రోడ్డు ఆక్రమణలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో తొలగించారు.ఆక్రమణలను తొలగించడంతో రహదారిపై అందుబాటులో ఉన్న స్థలం ఖాళీ కావడంతో వాహనాల రాకపోకలకు మరింత సౌకర్యం ఏర్పడింది.గతంలో ఆక్రమణల కారణంగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నెమ్మదిగా సాగుతూ రద్దీ ఏర్పడేదని, ఆక్రమణల తొలగింపు అనంతరం ట్రాఫిక్ ప్రవాహం మెరుగుపడి వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయని ట్రాఫిక్



పోలీసులు తెలిపారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్ త్రిముల్ఘెరి డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు, బేగంపేట్ ట్రాఫిక్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ కె.కె. శ్రీనివాస్, ఆర్ఎస్ఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ శివరాజు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో పాటు జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కుర్మయ్య తదితరులు



పాల్గొన్నారు.రహదారులపై ట్రాఫిక్ రాకపోకలకు ఆటంకంగా ఉన్న ఆక్రమణలను తొలగిస్తూ, సురక్షితమైన మరియు సాఫీమైన ట్రాఫిక్ ప్రవాహం కోసం అవసరమైన ప్రాంతాల్లో ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లను నిరంతరం కొనసాగిస్తామని ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

# కోకాపేట్‌లో వ్యర్థాల వేర్పాటుపై అవగాహన

**నో బిన్ -- నో ట్రేడ్ అంశంపై వ్యాపారస్తులకు సూచనలు**
**వ్యాపార సముదాయాలలో రెండు డస్ట్ బిన్నులు తప్పనిసరి**
**పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు వ్యాపారస్తులు సహకరించాలి**
**నార్సింగి సర్కిల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం**

రాజేంద్రనగర్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు వ్యాపారస్తులు సహకరించాలని నార్సింగి సర్కిల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం కోరారు. సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి సర్కిల్ పరిధిలోని వార్డు నం. 125, కోకాపేట్‌లో వ్యాపారస్తులకు తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర చెత్త వేర్వేరుగా సేకరించడం, నిర్వహించడంపై గురువారం నార్సింగ్



సర్కిల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నో బిన్ -- నో ట్రేడ్ అంశంపై వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తూ, ప్రతి వ్యాపార సంస్థలో తడి చెత్త, పొడి చెత్త కోసం రెండు ప్రత్యేక బిన్నులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పరిసరాలను



పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యాపారస్తులు మున్సిపల్ సిబ్బందికి సహకరించి, చెత్తను మూలస్థాయిలోనే వేరు చేసి అందించాలని అధికారులు కోరారు.

# ట్రాస్మా ఉప్పల్ మండల అధ్యక్షుడిగా

**భూరెడ్డి సంజీవరెడ్డి**
**శుభాకాంక్షలు తెలిపిన ట్రస్మా రాష్ట్ర,జిల్లా నాయకులు**

**ఉప్పల్,అక్టోబర్ 08,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఉప్పల్ మండల అధ్యక్షుడిగా భూ రెడ్డి సంజీవ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. రామంతాపూర్ లోని శ్రీ సాయి హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకుల సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. అనిల్ కుమార్, రాష్ట్ర కోశాధికారి కె. శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి లయన్ రామ్ చందర్, అసోసియేట్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి,లయన్ సత్య రెడ్డి తదితర రాష్ట్ర నాయకులు హాజరై నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ఆంజనేయులు తదితర జిల్లా నాయకులు, ఉప్పల్ మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు ఉప్పల్ తో పాటు చిలుకానగర్, నాచారం మల్లాపూర్ నాగోల్ రామంతాపూర్ తదితర ప్రాంతాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ మండలం లోని ప్రైవేట్ పాఠశాలల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కరస్పాండెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కరస్పాండెంట్ కు ట్రస్మా అండ గా ఉంటుందని,విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు పాఠశాలల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని చెప్పారు.



# మహిళలను విద్యార్థులను ఉనికి కోసం వాడుకోవడం మీ దిగజారుడుతనం

**బీఆర్ఎస్ నేతలకు హితవు పలికిన చిన్న రావిరాల సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్**

**అబ్దుల్లాపూర్ మెట్టు,అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి):** రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని చిన్న రావిరాల గ్రామ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం వాస్తవాలను వక్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు పొందుతున్న ప్రయోజనాలను స్వయంగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి బొంగ్లూరు నుంచి ఇంజాపూర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు, విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడి పథకం ద్వారా వారికి కలుగుతున్న ప్రయోజనాలు, ఆదా అవుతున్న మొత్తాలపై ఆరా తీశారని పేర్కొన్నారు.ఈ క్రమంలో ఓ విద్యార్థినితో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడిన వీడియోను కొందరు రాజకీయ నాయకులు వక్రీకరించి, ఎడిట్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఒక ప్రజాప్రతినిధి తన నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి ఆప్యాయంగా పలకరించడం సహజమైన విషయమని, దానికి రాజకీయ రంగు పులమడం తగదన్నారు. మహిళలు, విద్యార్థులను రాజకీయ కక్ష సాధింపులకు పావులుగా ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. ఎమ్మెల్యేపై విమర్శలు చేయాలనుకుంటే ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై నిర్మాణాత్మకంగా విమర్శలు చేయాలని సూచించారు. వ్యక్తిగతంగా బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు కూడా హర్షించరని స్పష్టం



చేశారు.రాజకీయ విమర్శలను తాము స్వాగతిస్తామని, అయితే వాస్తవాలను వక్రీకరించి చిల్లర రాజకీయాలకు పాల్పడితే మాత్రం ప్రజలే తగిన సమాధానం చెబుతారని బాలకిషన్ గౌడ్ హెచ్చరించారు.ప్రజా సమస్యలపై ఆరోపణలు చేస్తే సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని, వ్యక్తిగత ఆరోపణలకు దిగడం సరికాదన్నారు.ఎమ్మెల్యే అంటే నియోజకవర్గంలోని ప్రజలందరి సంక్షేమాన్ని పట్టించుకునే బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధి అని, ఒక విద్యార్థినిని కూతురిలా భావించి ఆప్యాయంగా పలకరించడాన్ని సైతం వక్రీకరించడం నీచమైన ఆలోచనా విధానానికి నిదర్శనమని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# మహనీయుల విగ్రహాల వద్ద రాజకీయ ప్రచారమా?

**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు గౌరవం ఇవ్వాలి**
**రాజకీయ ఫ్లెక్సీలను తొలగించాలి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగులపల్లి మొగులయ్య**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** అక్టోబర్ 08 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,మహనీయులు బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల పరిసరాల్లో రాజకీయ ఫ్లెక్సీలను అటు ఇటు ఏర్పాటు చేయడం సరికాదని చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు మొగులపల్లి మొగులయ్య అన్నారు.మహనీయుల విగ్రహాలు ప్రజలకు స్ఫూర్తినిచ్చే పవిత్ర ప్రదేశాలుగా ఉండాలని, వాటి చుట్టూ రాజకీయ ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల వారి గౌరవానికి భంగం కలిగే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,బాబు జగ్జీవన్‌రామ్ వంటి మహనీయుల ఆశయాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మొగులయ్య పేర్కొన్నారు.రాజకీయ నాయకులు తమ ప్రచారానికి ఇతర ప్రదేశాలను వినియోగించుకోవాలని,మహనీయుల విగ్రహాల పరిసరాలను రాజకీయ ఫ్లెక్సీలకు వేదికగా మార్చకూడదని సూచించారు.విగ్రహాల చుట్టూ ఏర్పాటు చేసిన రాజకీయ ఫ్లెక్సీలను తొలగించి,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,బాబు జగ్జీవన్‌రామ్ మహనీయుల విగ్రహాలకు గౌరవప్రదమైన వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను మొగులపల్లి మొగులయ్య కోరారు.




# మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే.. చర్యలు తప్పవు!

**ట్రాఫిక్ సిఐ సతీష్**
**32 డ్రంక్ డ్రైవ్ కేసులు పరిష్కారం**
**ఏడుగురికి ట్రాఫిక్ డ్యూటీ.. ఒకరికి జైలు**

**చేవెళ్ల, అక్టోబరు 8 (ప్రజాజ్యోతి):** మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సతీష్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కఠినంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సోమవారం నుంచి గురువారం వరకు నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌కు సంబంధించి 32 కేసులు పరిష్కరించినట్లు ఇన్‌స్పెక్టర్ సతీష్ వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు ఏడుగురికి ట్రాఫిక్ డ్యూటీ విధించగా.. ఒకరికి జైలు శిక్ష పడినట్లు తెలిపారు.



**మత్తులో డ్రైవింగ్.. ప్రాణాలతో చెలగాటం**

మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్ ప్రాణాలతో పాటు వాహనంలో ఉన్నవారు, ఇతర వాహనదారులు, పాదచారుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని సతీష్ హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానాతో పాటు కోర్టు ఆదేశాల మేరకు జైలు శిక్ష, ఇతర శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనం నడపొద్దని.. మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు.

# పారిశుధ్య సమస్యల పరిష్కారానికి అధికారులతో ముద్దం నర్సింహ యాదవ్ సమావేశం

**బోయిన్‌పల్లి డివిజన్‌లో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి**



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి డివిజన్‌లో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో జోనల్ హెడ్ రణధీర్, జోనల్ ఇన్‌చార్జ్ ఆకాష్, బోయిన్‌పల్లి సర్కిల్ ఇన్‌చార్జ్ అరుణ, నరసింహమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లో నెలకొన్న పారిశుధ్య పరిస్థితులు, చెత్త సేకరణ, శానిటేషన్ సిబ్బంది పనితీరు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులతో ముద్దం నర్సింహ యాదవ్ చర్చించారు.పారిశుధ్య సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణను క్రమబద్ధీకరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. డివిజన్‌లో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం కృషి చేస్తామని ముద్దం నర్సింహ యాదవ్ తెలిపారు.

# వాస్తవాలను వక్రీకరించి బురదజల్లడం తగదు

**రాజకీయ విమర్శలకు ప్రజా సమస్యలే ప్రాతిపదిక కావాలి**

**బీఆర్ఎస్ నేతలకు అబ్దుల్లాపూర్ మెట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బింగి దేవదాస్ గౌడ్ హితవు**

అబ్దుల్లాపూర్ మెట్టు,అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి): రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని మాజీ జెడ్పిటిసి, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బింగి దేవదాసు గౌడ్ ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం వాస్తవాలను వక్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు పొందుతున్న ప్రయోజనాలను స్వయంగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి బొంగ్లూరు నుంచి ఇంజాపూర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు, విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడి పథకం ద్వారా వారికి కలుగుతున్న ప్రయోజనాలు, ఆదా అవుతున్న మొత్తాలపై ఆరా తీశారని పేర్కొన్నారు.ఈ క్రమంలో ఓ విద్యార్థినితో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడిన వీడియోను కొందరు రాజకీయ నాయకులు వక్రీకరించి, ఎడిట్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఒక ప్రజాప్రతినిధి తన నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి ఆప్యాయంగా పలకరించడం సహజమైన విషయమని, దానికి రాజకీయ రంగు పులమడం తగదన్నారు. మహిళలు, విద్యార్థులను రాజకీయ కక్ష సాధింపులకు పావులుగా ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. ఎమ్మెల్యేపై విమర్శలు చేయాలనుకుంటే ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై నిర్మాణాత్మకంగా విమర్శలు చేయాలని సూచించారు. వ్యక్తిగతంగా బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు కూడా హర్షించరని స్పష్టం చేశారు.రాజకీయ విమర్శలను తాము స్వాగతిస్తామని, అయితే వాస్తవాలను వక్రీకరించి చిల్లర రాజకీయాలకు పాల్పడితే మాత్రం ప్రజలే తగిన సమాధానం చెబుతారని బింగి దేవదాసు గౌడ్ హెచ్చరించారు.ప్రజా సమస్యలపై ఆరోపణలు చేస్తే సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని, వ్యక్తిగత



ఆరోపణలకు దిగడం సరికాదన్నారు.ఎమ్మెల్యే అంటే నియోజకవర్గంలోని ప్రజలందరి సంక్షేమాన్ని పట్టించుకునే బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధి అని, ఒక విద్యార్థినిని కూతురిలా భావించి ఆప్యాయంగా పలకరించడాన్ని సైతం వక్రీకరించడం నీచమైన ఆలోచనా విధానానికి నిదర్శనమని బింగి దేవదాస్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# రాజకీయ ప్రయోజనాల కోసం వాస్తవాలను వక్రీకరించొద్దు

**బిఆర్ఎస్ నాయకులకు హితవు పలికిన మాజీ ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్**

అబ్దుల్లాపూర్ మెట్టు,అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) రాజకీయంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఎదుర్కొనే సత్తా లేక తమ ఉనికిని కాపాడుకునేందుకు వాస్తవాలను వక్రీకరించి బిఆర్ఎస్ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం ఆయనపై బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకంపై మహిళలు ఏ విధంగా లబ్ధి పొందుతున్నారు అనే విషయాన్ని తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి బొంగులూరు నుండి ఇంజాపూర్ వరకు బస్సులో ప్రయాణం చేస్తూ మహిళలు ఇంజనీరింగ్ విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. ఈ క్రమంలో వారు మహాలక్ష్మి పథకం ద్వారా తమకు ఎంతో లబ్ధి



చేకూరుతుందని వేల రూపాయలు ఆదా అవుతున్నాయని తెలియజేయడం జరిగింది. ఈ క్రమంలో బస్సులో ఎమ్మెల్యే ఒక అమ్మాయిని తన కూతురుగా భావించి ఆప్యాయంగా పలకరిస్తూ చనువుగా మాట్లాడుతున్న వీడియోను జీర్ణించుకోలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ రాక్షసానందం పొందడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయంగా విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమేనని, మహిళలు విద్యార్థులను రాజకీయ కక్ష సాధింపులకు ఆయుధంగా వాడుకోవడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. పచ్చకామెర్లు ఉన్న వాళ్లకు లోకమంతా పచ్చగానే కనిపిస్తుందని, ఇలాంటి ఆరోపణలు మీ దిగజారుడు రాజకీయాలకు ప్రతిబింబంగా ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలపై ఆరోపణలు చేస్తే తాము ఆహ్వానిస్తామని, ఇలాంటి చిల్లర రాజకీయాలు భవిష్యత్తులో పునరావృతం అయితే ప్రజలే తన్ని తరిమి కొడతారని ఆయన హెచ్చరించారు. ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ప్రజలందరికీ వారి ఆలనా పాలన చూసే తండ్రి లాంటి వాడు అని.ఒక విద్యార్థిని తన కూతురుగా భావించి ఆప్యాయంగా చనువుగా దగ్గరకు తీసుకొని మహాలక్ష్మి పథకం గురించి వారి అభిప్రాయాలను తీసుకుంటుంటే ఆ బంధాన్ని కూడా నీచపు బుద్ధితో చూడడం సిగ్గుచేటని మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# డా. ఏఎస్ రావు నగర్‌లో రూ.1.83 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్,అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి): డా. ఏఎస్ రావు నగర్ వార్డు నం.15 పరిధిలో రూ.1.83 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టనున్న 7 అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు ప్రధానం గా పలు ప్రాంతాల లో సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పనులను చేపట్టనున్నారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు వర్షాకాలంలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ఈ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అయ్యప్ప స్వామి దేవాలయం, సౌత్ కమలా నగర్ బైలేన్లు, మహేష్ నగర్--గాయత్రి నగర్ రోడ్డు, నాయక్రాంతి నగర్ -నేతాజీ నగర్ జంక్షన్, శ్రీనివాస్ నగర్, కమలా నగర్, శ్రీనగర్ కాలనీ, సుభాష్ చంద్ర నగర్, న్యూ శ్రీనివాస్ నగర్, వీ.ఎన్. రెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో ఈ అభివృద్ధి పనులు జరగనున్నాయి.

1,అయ్యప్ప స్వామి దేవాలయం, సౌత్ కమలా నగర్ పరిధిలో సీసీ రోడ్లు, బైలేన్ల నిర్మాణం -- రూ.30.50 లక్షలు

2,మహేష్ నగర్ నుంచి గాయత్రి నగర్ రోడ్డు వరకు సీసీ రోడ్డు -- రూ.19 లక్షలు

3.నాయక్రాంతి నగర్ ప్లాట్ నం.58 నుంచి నేతాజీ నగర్ జంక్షన్ వరకు స్టార్మ్ వాటర్ డ్రైన్ -- రూ.52 లక్షలు

4.ఆటోస్టాండ్, శ్రీనివాస్ నగర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వద్ద కమలా నగర్‌లో సీసీ రోడ్లు -- రూ.18 లక్షలు

5.పోచమ్మ దేవాలయం, శ్రీనగర్ కాలనీలో సీసీ రోడ్లు -- రూ.16.50 లక్షలు

6.సుభాష్ చంద్ర నగర్‌లో హెచ్.నెం. 9-124/దీ నుంచి రిం డిజైన్ టెక్నాలజీస్ వరకు సీసీ రోడ్డు -- రూ.28 లక్షలు

7.న్యూ శ్రీనివాస్ నగర్ రోడ్లు 10, 11, 12తో పాటు వీ.ఎన్. రెడ్డి నగర్‌లో కల్వర్ట్ సమీపం లో సీసీ రోడ్లు -రూ.19 లక్షలు

ఈ సందర్భం గా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతు లను కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, డా. ఏఎస్ రావు నగర్‌లో పెండింగ్ లో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరిత గతిన పూర్తి



చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట నాయకులు సోమ శేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు శిరీష సోమ శేఖర్ రెడ్డి, కొత్త రామారావు మాజీ డివిజన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఐ ఆర్ అక్రమాలపై భారీ నిరసన మార్చ్‌లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(ప్రజా జ్యోతి ) హైదరాబాద్: ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలు, అవకతవకలకు నిరసనగా ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ ఇందిరా గాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్ వరకు నిర్వహించిన భారీ నిరసన మార్చ్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని, ఓటర్ల జాబితాలో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాతత్వం ఉండాలని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, ఓటర్ల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు, మంత్రివర్యులు, డీసీసీ సభ్యులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సి , ఎస్ టీ , న్ ఎస్ యూ ఐ , ఐ న్ టీ యూ సి విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణ కోసం.. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం..




కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు.

# చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లాడ్జి యజమానులు మేనేజర్లకు కౌన్సెలింగ్





శేరిలింగంపల్లి,అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జిల యజమానులు, మేనేజర్లను గురువారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి,లాడ్జిల నిర్వహణ మరియు నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కౌన్సెలింగ్ నిర్వహించాము.ఈ సందర్భంగా లాడ్జిలో బస చేసే వ్యక్తుల గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా పరిశీలించి, వారి పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించాము. అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించాము.లాడ్జిలలో ఏర్పాటు చేసిన సిసిటీవీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, ముఖ్యమైన ప్రదేశాలు పూర్తిగా కవర్ అయ్యేలా కెమెరాలను ఏర్పాటు చేయాలని, సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని సూచించాము.మైనర్లు, అనుమానాస్పద వ్యక్తులకు నిబంధనలకు విరుద్ధంగా గదులు ఇవ్వడం, మాదకద్రవ్యాల వినియోగం, వ్యభిచారం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు లాడ్జిలను వేదికగా మారనివ్వకూడదని సూచించాము.లాడ్జిలలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావులేకుండా యజమానులు, మేనేజర్లు అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణలో పోలీసులకు పూర్తి సహకారం అందించాలని సూచించాము.నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశాము.

# 1.6 గ్రాముల ఎండిఎంఎ స్వాధీనం చేసుకున్న సిఐ నాగరాజు



శేరిలింగంపల్లి,అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి): మాదాపూర్ సాయినగర్ ప్రాంతంలో డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ ఏ టీమ్ సీఐ నాగరాజు సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో నిఖిల్ శర్మ (32) అనే వ్యక్తి వద్ద 1.6 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని డ్రగ్స్ ను మాదాపూర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

# రోడ్డు మధ్యలో వీధి స్తంభాలు.. ప్రజలకు ఇబ్బందులు



దూల్లపల్లి అయ్యప్ప కాలనీ అక్టోబర్ 8(ప్రజా జ్యోతి ) అయ్యప్ప కాలనీలో రోడ్డు మధ్యలో ఉన్న వీధి విద్యుత్ స్తంభాల కారణంగా ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు మధ్యలో స్తంభాలు ఉండటంతో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోందని స్థానికులు తెలిపారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిన వీధి స్తంభాలను పరిశీలించి, అవసరమైతే పక్కకు మార్చాలని బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు దుర్గా అశోక్ సంబంధిత అధికారులను కోరారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ నాలా ఆక్రమణపై ఫిర్యాదు.. విచారణ లేకుండానే క్లోజ్ చేశారా?

**భద్రసాయి నగర్‌లో ప్రజా**





**ఫిర్యాదుపై ప్రశ్నలు**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8(ప్రజా జ్యోతి ) సీఎంసీ జీడిమెట్ల జోన్--55 పరిధిలోని భద్రసాయి నగర్‌లో ప్రభుత్వ నాలా ఆక్రమణకు సంబంధించి చేసిన ప్రజా ఫిర్యాదుపై అధికారుల తీరుపై ఫిర్యాదుదారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గ్రీవెన్స్ నంబర్ 1609266145260తో చేసిన ఫిర్యాదుపై సరైన స్థల పరిశీలన, సమగ్ర విచారణ జరపకుండానే ఫిర్యాదును ముగించారని ఆరోపిస్తున్నారు. నాలాపై సైట్‌కు వెళ్లేందుకు స్లాబ్ ఏర్పాటు చేసినట్లు అధికారుల నివేదికలో పేర్కొన్నప్పటికీ, అక్కడ ఆక్రమణ లేదని ఎలా నిర్ధారించారనే ప్రశ్నలను ఫిర్యాదుదారు లేవనెత్తుతున్నారు. ప్రభుత్వ నాలా విషయంలో పూర్తి స్థాయిలో స్థల పరిశీలన చేసి, సంబంధిత రికార్డులను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా, ఆ ప్రక్రియను పాటించలేదని ఆరోపిస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన మైక్యూర్ యాప్‌లో ఫిర్యాదును సరైన విచారణ లేకుండా క్లోజ్ చేయడం వల్ల ప్రజా ఫిర్యాదుల వ్యవస్థపై అనుమానాలు తలెత్తుతున్నాయని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై తన వద్ద ఉన్న ఆధారాలను జోనల్ కమిషనర్, కమిషనర్, ప్రజావాణి, హైడ్రాకు సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ నాలా పరిస్థితిపై స్వతంత్రంగా విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సగరులను బీసీ 'ఎ' లోకి మార్చాలి

**ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు...**



**కె పి హె చ్బి కాలనీ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబాటుకు లోనైన సగర కులాన్ని బి.సి డి నుంచి ఏ లోకి మార్చాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మూసాపేట్ సగర సంఘం అధ్యక్షులు మోడల శ్రీనివాస్ సగర అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్థికంగా చతికిలబడ్డ సగరులు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో రాణించాలంటే బీసీఏ లోకి మార్చాలని ఉప్పరి శేఖర్ సగర అన్నారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ఎన్టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సగరులను బిసి డి నుంచి ఏలోకి మారుస్తూ జీవో 166 ను విడుదల చేశారని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు సగరుల జీవితాలలో ఎలాంటి మార్పు లేదని, ఆర్థికంగా వెనుకబాటుకు అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా సగరులను వెంటనే బీసీ డి నుంచి ఏ లోకి మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే భవిష్యత్తులో జాతి మొత్తం సంఘటితంగా పోరాటం కొనసాగిస్తుందని వెల్లడించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. మూసాపేట్ సగర సంఘం అధ్యక్షులు మోడల శ్రీనివాసగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోడల రవి సగర, ఆవుల వెంకటరాముల సగర, సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దిండి శేఖర్ సగర, రాష్ట్ర సగర మహిళా సంఘం అధ్యక్షురాలు అతినారపు విజయలక్ష్మి సగర, ప్రధాన కార్యదర్శి సుర జయమ్మ సగర, కోశాధికారి అస్కాని గాయత్రి సగర, సీనియర్ నాయకులు కురుమూర్తి సగర, కృష్ణ సగర తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల అక్రమ రవాణా.!

**ఆదుకున్న ఆదిభట్ల పోలీసులు అదుపులో డీసీఎం**
**పశువులను ధ్యాన్ ఫౌండేషన్ గోశాలకు తరలింపు**
**డ్రైవరు మరో వ్యక్తిపై కేసు నమోదు దర్యాప్తు...**






**ఆదిభట్ల అక్టోబర్ 8 ప్రజాజ్యోతి:** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మూగజీవాలను తరలిస్తున్న డీసీఎంను పట్టుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. బొంగుళూరులోని ప్రమిద కన్వెన్షన్ హాల్ వద్ద వాహన తనిఖీ నిర్వహించగా, ఇబ్రహీంపట్నం నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఒక డీసీఎం వాహనాన్ని పోలీసులు అడగించి తనిఖీ చేయగా 17 ఆవులు, 8 ఎద్దులు, 13 దూడలను (మొత్తం 38 పశువులను) తాళ్లతో కట్టి వాటిని క్రూరంగా బంధించి హైదరాబాద్‌లోని బహదూర్‌పురా కబేళాకు తరలించే ప్రయత్నం చేశారని పోలీసులు తెలిపారు. అధిక లాభాలు అర్జించాలనే దురుద్దేశంతో....ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సదా వీర వెంకట మణికంఠ, డ్రైవర్ సంగప్ప ఇద్దరు కలిసి, ఆవులను, దూడలను వధశాలకు తరలించి, అధిక లాభాలు అర్జించాలనే దురుద్దేశంతో కొనుగోలు చేశారని అన్నారు. విశ్వాసనీయ సమాచారాన్ని అందుకున్న పోలీసులు, అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎంను అదుపులోకి తీసుకుని, ఆ పశువులను రక్షించి, వాటి సంరక్షణ పోషణ కోసం ముచింతల్‌లోని ధ్యాన్ ఫౌండేషన్ గోశాలకు తరలించారు. ఇద్దరు వ్యక్తులను, డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు, అవసరమైన చట్టపరమైన చర్యల కోసం నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు

**అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్**



**ఉప్పల్, అక్టోబర్ 8,(ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం, తార్నాకలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై కమిషనర్ శ్రీ టి. వినయ్ కృష్ణా రెడ్డి ఐఏఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బతుకమ్మ వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో, సురక్షితమైన వాతావరణంలో నిర్వహించుకునేలా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, రహదారుల నిర్వహణ, వీధి దీపాలు, తాగునీరు, ప్రజా సౌకర్యాలు, ట్రాఫిక్ నిర్వహణ, వ్యర్థాల సేకరణ, పార్కులు మరియు పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.

**పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి**

బతుకమ్మ వేడుకలు జరిగే ప్రదేశాల్లో కార్యక్రమానికి ముందు, కార్యక్రమ సమయంలో, అనంతరం పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరంగా కొనసాగించాలని కమిషనర్ ఆదేశించారు. చెత్త పేరుకుపోకుండా తక్షణమే సేకరించి తరలించేలా ప్రత్యేక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు.

**ప్రజా సౌకర్యాలకు ప్రాధాన్యత**

వేడుకలకు వచ్చే మహిళలు, కుటుంబాలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు, వెలుతురు, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

**ట్రాఫిక్, భద్రతపై సమన్వయం**

బతుకమ్మ వేడుకల సమయం లో ప్రజల రాకపోకలు పెరిగే అవకాశం ఉన్నందున, అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు, ప్రజల భద్రతకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు.

**సిబ్బంది చురుకైన భాగస్వామ్యం**

బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ముఖ్యమైన పండుగ అని పేర్కొంటూ, మున్సిపల్ సిబ్బంది కూడా బతుకమ్మ వేడుకల్లో చురుకుగా పాల్గొని పండుగ స్ఫూర్తిని పెంపొందించాలని కమిషనర్ ప్రోత్సహించారు. అదే సమయంలో తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్, అదనపు కమిషనర్ (పారిశుద్ధ్యం) సి.ఎన్. రఘు ప్రసాద్, చీఫ్ ఇంజినీర్ బి.ఎల్. శ్రీనివాస్, సూపరింటెండింగ్ ఇంజినీర్లు లక్ష్మణ్, రమేష్ బాబు,నాగేందర్, యుబీడీ డైరెక్టర్ సునంద, డిప్యూటీ డైరెక్టర్లు అన్నపూర్ణ, శ్రీధర్,ఏ ఎం సి శ్రావణి, పీడీ యూసిడీ నిరుపమ, మిషన్ కోఆర్డినేటర్ భాను ప్రకాశ్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలను సురక్షితంగా, పరిశుభ్రంగా, సజావుగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్, టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పోరుబాట..

**చలో లోక్‌భవన్‌లో బండి రమేష్**



**కూకట్ పల్లి ప్రజాజ్యోతి అక్టోబర్ 8:** ఓట్ల సవరణ ప్రక్రియలో ఎస్ఐఆర్ పేరుతో అక్రమాలు జరుగుతున్నాయంటూ ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'సేవ్ డెమోక్రసీ' కార్యక్రమంలో భాగంగా గురువారం 'చలో లోక్‌భవన్' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలను, ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ప్రజల ఓటు హక్కును పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, బ్లాక్, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, సేవాదళ్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐతో పాటు వివిధ అనుబంధ విభాగాల నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రతి పోరాటంలో నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని బండి రమేష్ పిలుపునిచ్చారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది:

**ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలి --- మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(ప్రజా జ్యోతి )** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది పట్టభద్రులంతా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి విద్యావంతులు యువత రాజకీయాల్లోకి రావాలి మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు గూడవరమ్మ ఐలయ్య గౌడ్ పిలుపు రోడా మేస్త్రి నగర్ డివిజన్ మగ్గం నగర్ లో మాజీ కౌన్సిలర్ కార్యాలయంలో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమము అవగాహన సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకొని ఓటు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలలో యువతి యువకులు విద్యార్థి యువజనులు పాల్గొనాలని విద్యావేత్తలతో సమాజం మార్పు వస్తుందని అన్నారని అన్నారు పట్టభద్రులు 2023 డిగ్రీ పాసైన వారు 6నవంబర్ 2026 లోపు ఓటు నమోదు చేసుకోవాలని నమోదు చేసుకోవడానికి కార్యాలయంలో అందుబాటులో ఉంటారని అన్నారు హైదరాబాద్ మహబూబ్నగర్ రంగారెడ్డి జిల్లా పరిధిలోని డిగ్రీ పాసైన యువతి యువకులు ఓటు నమోదు చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు మద్దతు తెలిపాలని కోరారు ఈ కార్యక్రమంలో స్వర్ణలత సత్యలక్ష్మి ఇతరులు పాల్గొన్నారు

# ఘనంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కామాఖ్య అమ్మవారి ఆవరణలో ఘనంగా నిర్వహణ**
**శ్రీనివాస్ రెడ్డికి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి )** నిజాంపేట్ ప్రజల అభిమాన నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో వెలసిన ప్రముఖ శ్రీ కామాఖ్య అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. నిజాంపేట్ ప్రాంత ప్రజలతో సన్నిహితంగా ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తూ కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారని నాయకులు పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ, అవసరమైన సమయంలో అండగా ఉంటూ, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఆయనకు ప్రజల్లో మంచి గుర్తింపు ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతూ, ప్రాంత అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న నాయకుడిగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి తన ప్రత్యేకతను చాటుకుంటున్నారని తెలిపారు. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లే స్వభావం, ప్రజలకు అందుబాటులో ఉండే తత్వం, సేవ చేయాలనే సంకల్పం ఆయనకు ప్రజల్లో మరింత ఆదరణ తీసుకొచ్చాయని అన్నారు. జన్మదినం సందర్భంగా కామాఖ్య అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో విశేషమని, అమ్మవారి కృపాకటాక్షాలతో కొలన్ శ్రీనివాస్ రెడ్డికి మంచి ఆరోగ్యం, ఆనందం, విజయాలు చేకూరాలని నాయకులు ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత బాధ్యతలు చేపట్టి ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించాలని పలువురు నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు కోరుకున్నారు.

# ఎక్సైజ్‌శాఖలో ఆన్‌లైన్ కేసుల నమోదుకు మొదలు కానున్న ప్రకియ

**క్యూర్ డీసీల సమీక్షా సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ కమిషనర్ సి.హరికిరణ్ వెల్లడి..**





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** ఎక్సైజ్ శాఖలో కూడ ఆన్‌లైన్‌లో ఎక్సైజ్ కేసుల నమోదు ప్రకియను ముందుకు తీసుక వెళ్లడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ ఆదేశాలు జారీ చేశారు.గురువారం ఆబ్కారీ భవన్‌లో జరిగిన క్యూర్ డీసీలు,ఇతర అధికారులతో కమిషనర్ సమీక్షా నిర్వహించారు.పోలీస్ శాఖ రీతిలో ఎక్సైజ్ శాఖలో కూడ ఆన్‌లైన్ కేసుల నమోదు ప్రకియను తీసుక రావాలని చర్యలు చేపట్టామని కమిషనర్ అన్నారు.కొత్తగా బార్ల కోసం వచ్చే వరఖాస్తులను లాటరీ పద్దతి డ్రా తీయడానికి అవసరమైన చర్యలను డీసీలు చేపట్టాలని అన్నారు.డిఫెన్స్,మద్యంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే మద్యాన్ని పూర్తిగా అరికట్టడానికి ఎక్సైజ్‌శాఖ దాడులను ముమ్మరం చేసి అక్రమ మద్యం రవాణను అరికట్టాలన్నారు.డ్రగ్స్, గంజాయి,నాటుసారాను పూర్తిగా లేకుండా చేయడానికి ఎక్సైజ్ శాఖ గట్టి నిఘా కట్టడి చేయాలనీ కమిషనర్ అదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాషిన్ ఖురేషి,జాయింట్ కమిషనర్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) జి.అంజన్‌రావు, గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి డిప్యూటి కమిషనర్లు ఏ.శ్రీనివాసరెడ్డి, జె.హరి కిషన్,ప్రణవీ, టీజీబీసీఎల్ డీసీ పి.దశరథ్, అసిస్టెంట్ కమిషనర్ (హెడ్ క్వార్టర్స్) శీలం శ్రీనివాస్,డి.శ్రీనివాస్, డి.శ్రీనివాసరెడ్డి, ఈఎస్‌లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కలిసిన ప్రజలు



**కత్బుల్లాపూర్ అక్టోబర్ 8(ప్రజాజ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు...

# పాస్‌వర్డ్ చెప్పలేదని.. హత్య!

**మొబైల్ కోసం గొడవ.. కర్రలతో దాడి**
**కందవాడ డంపింగ్ యార్డులో దారుణం..**
**పోలీసుల ఎదుట నిందితుడి లొంగుబాటు**





**చేవెళ్ల, అక్టోబరు 8 (ప్రజా జ్యోతి):** మొబైల్ ఫోన్ చోరీ విషయంలో తలెత్తిన వివాదం ఓ వ్యక్తి హత్యకు దారితీసింది. ఫోన్ పాస్‌వర్డ్ చెప్పలేదని దాడి చేసి హత్య చేసినట్లు నిందితుడు పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. చేవెళ్ల మండలం కందవాడ గ్రామ పరిధిలోని డంపింగ్ యార్డులో బుధవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.

**ఫోన్ కోసం.. డంపింగ్ యార్డుకు**

పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. ఈ నెల 7న రాత్రి 11 నుంచి 11.30 గంటల మధ్య చేవెళ్ల బస్‌స్టాండ్ వద్ద సుమారు 40--45 ఏళ్ల వయస్సున్న గుర్తుతెలియని వ్యక్తి వద్ద చేవెళ్ల గ్రామానికి చెందిన కృష్ణ, సాయి మొబైల్ ఫోన్ చోరీ చేసినట్లు తెలుస్తోంది. ఫోన్ తిరిగి ఇవ్వాలని బాధితుడు కోరడంతో పాటు పోలీసులకు చెబుతానని హెచ్చరించినట్లు సమాచారం. దీంతో అతడిని మభ్యపెట్టి కందవాడ డంపింగ్ యార్డుకు తీసుకెళ్లినట్లు నిందితుడి వాంగ్మూలంలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.

**పాస్‌వర్డ్ చెప్పలేదని దాడి**

డంపింగ్ యార్డులోని షెడ్‌లోకి తీసుకెళ్లి ఫోన్ పాస్‌వర్డ్ చెప్పాలని ఒత్తిడి చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు నిరాకరించడంతో తొలుత చేతులతో, ఆ తర్వాత చెక్క కర్రలతో దాడి చేసినట్లు నిందితుడు వెల్లడించినట్లు పేర్కొన్నారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో బాధితుడు మృతిచెందినట్లు తెలిపారు.

**ఫోన్‌ను మంటల్లో పడేసి..**

ఘటనకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేసేందుకు బాధితుడి మొబైల్ ఫోన్‌ను డంపింగ్ యార్డులో కాలుతున్న ప్రదేశంలో పడేసినట్లు నిందితుడు వాంగ్మూలంలో చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పోరుబాట..

చలో లోక్‌భవన్‌లో బండి రమేష్

కూకట్ పల్లి ప్రజాజ్యోతి అక్టోబర్ 8: ఓట్ల సవరణ ప్రక్రియలో ఎస్ఐఆర్ పేరుతో అక్రమాలు జరుగుతున్నాయంటూ ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ

# జీజీహెచ్ మహేశ్వరానికి అత్యాధునిక అల్ట్రాసౌండ్ యంత్రం



**ఎల్బీనగర్ అక్టోబరు 8 (ప్రజా జ్యోతి)** జీజీహెచ్ మహేశ్వరం వనస్థలిపురం ఆసుపత్రికి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ ఎల్‌బీనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సుమారు రూ.20 లక్షల విలువైన అత్యాధునిక ఫిలిప్స్ 'అఫినిటీ 30' అల్ట్రాసౌండ్ యంత్రాన్ని సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా విరాళంగా అందజేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్, రేడియాలజీ విభాగాధిపతి డా. అశ్విని జ్యోతి ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ జోనల్ హెడ్ లక్ష్మణ్ గూడా యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. బి. నాగేందర్, లక్ష్మణ్ గూడా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సిఎస్ఆర్ కార్యక్రమాలు దోహదపడుతున్నాయని తెలిపారు. అత్యాధునిక అల్ట్రాసౌండ్ యంత్రం అందుబాటులోకి రావడంతో పేద గర్భిణులు, గైనకాలజీ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని పేర్కొన్నారు. సేవా కార్యక్రమానికి సహకరించిన కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యాజమాన్యానికి ఆసుపత్రి తరఫున కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ విక్రమ్, సీఎస్ఆర్ఎంఓ డా. దామోదర్, రేడియాలజీ హెచ్ఓడీ డా. అశ్విని జ్యోతి, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

# వారం రోజుల్లో బీటీ రోడ్డు పనులు పూర్తి చేస్తాం

**కంటోన్మెంట్‌లో రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి**






**బోయిన్ పల్లి, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు వార్డు--2 పరిధిలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ శంకుస్థాపన చేశారు.గన్‌బజార్ పంప్‌హౌస్ నుంచి ఇందిరా చౌక్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు సుమారు రూ 30 లక్షల కంటోన్మెంట్ బోర్డు నిధులతో చేపట్టనున్న నూతన రోడ్డు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా బానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ వర్షాలు, ఇతర కారణాల వల్ల గతంలో నిలిచిపోయిన రోడ్డు పనులను తిరిగి ప్రారంభించామని, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా వారం రోజుల్లో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కంటోన్మెంట్‌కు టీపీటీ బకాయిలు, కేంద్ర ఫైనాన్స్ కమిషన్ ద్వారా ఖాతాలోకి వచ్చిన రూ 20 కోట్ల నిధులతో రానున్న రోజుల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు తదితర ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.డిసెంబర్ నాటికి సుమారు రూ 15 కోట్ల నిధులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.స్థానిక పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.అనంతరం కాలనీ వాసులు బానుక నర్మద మల్లికార్జున్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ బోర్డు మెంబర్ లక్ష్మణ్, వార్డు అధ్యక్షులు మందుల శ్రావణ్, సోషల్ వర్కర్ ఫసి, బీజేపీ సీనియర్ నాయకులు మహేందర్ సింగ్, అశోక్, పరశురాం యాదవ్, కిషోర్ కుమార్, సతీష్, జగన్, చిట్టిబాబు, చిన్న, వంశీ, వర్ష, గోపి తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సంకేపల్లిగూడలో ఇంకుడు గుంతలపై ప్రత్యేక కార్యక్రమం

**వర్షపు నీటిని ఒడిసిపట్టేలా గ్రామస్థులకు అవగాహన**
**మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య**



**షాబాద్ అక్టోబర్ 8 ( ప్రజా జ్యోతి )** షాబాద్ మండలం, సంకేపల్లిగూడ గ్రామంలో వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి మళ్లించి నీటి వనరులను పెంపొందించేందుకు ఇంకుడు గుంతల ఏర్పాటుపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇంకుడు గుంతల ప్రాధాన్యతను గ్రామస్థులకు వివరించారు. వర్షపు నీరు వృథాగా వెళ్లకుండా ప్రతి ఇంటి పరిసరాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ రాములు అంజిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# "చలో లోక్ భవన్ "

**కేంద్ర ఎన్నికల కమిషనర్ గణేష్ కుమార్ రాజీనామా చేయాలి**





**ఉప్పల్ అక్టోబర్ 8,(ప్రజా జ్యోతి ):** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన "చలో లోక్ భవన్ "కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీలో పీసీసీ అధ్యక్షులు, ఎం ఎల్ సి మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి, అజహరుద్దీన్ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,నర్సరెడ్డి భూపతి రెడ్డి , ఇండియా కూటమి నాయకులు, ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం నిర్వహించిన ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు తమ అభిప్రాయాలను బలంగా వ్యక్తం చేశారు.ఢ

# రేషన్ డీలర్ల ఎంపికపై అభ్యర్థుల ఆవేదన

**మార్కులు వెల్లడించకుండా.. ఎంపిక ఎలా?**
**అన్యాయం జరిగిందంటూ ఆర్టీఐ కింద ఆర్డీవోకు ఫిర్యాదు**
**మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్**





**చేవెళ్ల, అక్టోబరు 08(ప్రజా జ్యోతి):** రేషన్ డీలర్ల ఎంపిక ప్రక్రియపై అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ గుండాల, వెంకటాపురం, కౌకుంట్ల గ్రామాలకు చెందిన పలువురు అభ్యర్థులు చేవెళ్ల ఆర్డీవోను ఆశ్రయించారు. పరీక్ష, ఇంటర్వ్యూకు సంబంధించిన మార్కులు, ఎంపిక వివరాలను వెల్లడించాలని కోరుతూ సమాచార హక్కు చట్టం--2005 కింద ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కే. శ్రీనివాస్, సౌజన్య, ప్రభులింగం, విజయకాంత్, అబ్దుల్ నాయక్ విఘ్నేష్ తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

**'మహిళవు.. ఏం చేయగలవు?'**

గుండాల గ్రామానికి చెందిన కే. సౌజన్య తనకు ఇంటర్వ్యూలో వివక్ష ఎదురైందని ఆరోపించారు. మహిళను కావడంతో కించపరిచేలా మాట్లాడారని, "మహిళవు.. నువ్వేం చేయగలవు?" అన్నట్టుగా వ్యాఖ్యానించారని వాపోయారు. గ్రామానికి చెందిన మరో అభ్యర్థి తమకు తెలుసని, అతనికే డీలర్‌షిప్ ఇవ్వాలని భావిస్తున్నట్లు ఇంటర్వ్యూలోనే చెప్పినట్లు ఆరోపించారు. తనకు పొలం ఉందని.. వ్యవసాయం చేసుకోవచ్చని సూచించినట్లు తెలిపారు. దీనిపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని పేర్కొన్నారు.

**మార్కులు చెప్పరేం?**

తనకు పరీక్షలో వచ్చిన మార్కులు, ప్రశ్నపత్రం వివరాలు ఇవ్వాలని కోరగా పరీక్ష పత్రాల పరిశీలన టీఎస్‌పీఎస్సీలో జరిగిందని అధికారులు తెలిపినట్లు సౌజన్య పేర్కొన్నారు. పరీక్ష, ఇంటర్వ్యూ మార్కులను వెల్లడించకుండా ఎంపిక ఎలా చేపట్టారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

ఇంటర్వ్యూ వరకు వెళ్లినా..

కౌకుంట్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కృష్ణయ్య గౌడ్ పరీక్ష రాసి ఇంటర్వ్యూ వరకు వెళ్లినట్లు తెలిపారు. పేరు గ్రామం, వృత్తి, పొలం ఎంత ఉందనే సాధారణ ప్రశ్నలే అడిగారని.. సమాధానాలు ఇచ్చినా ఎంపిక కాలేదని వాపోయారు. ఎంపికకు సంబంధించిన మార్కులు, కారణాలను వెల్లడించలేదని ఆరోపించారు. తమ విద్యార్హతలకు తగిన ప్రాధాన్యం దక్కలేదని పేర్కొన్నారు.

**ప్రశ్నపత్రం లీకైందా?**

పరీక్ష, ఇంటర్వ్యూ ప్రక్రియపై అనుమానాలు ఉన్నాయని అభ్యర్థులు తెలిపారు. ప్రశ్నపత్రం లీక్ అయిందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. ఎంపిక ప్రక్రియపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని కోరారు.

**మళ్లీ పరీక్ష పెట్టాలి**

పరీక్ష, ఇంటర్వ్యూలో వచ్చిన మార్కులు, ఎంపికకు సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. అవసరమైతే మళ్లీ పరీక్ష నిర్వహించి అర్హత, మెరిట్ ఆధారంగా రేషన్ డీలర్లను ఎంపిక చేయాలని కోరారు. తమకు న్యాయం జరగకపోతే కలెక్టర్, సంబంధిత కమిషనర్‌తో పాటు ఉన్నతాధికారులను ఆశ్రయిస్తామని తెలిపారు.

# ప్రభుత్వ హామీల కోసం కొనసాగుతున్న పోరాటం.. 22వ రోజుకు రిలే నిరాహార దీక్షలు



**అల్వాల్, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా తక్షణమే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు 22వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా ఉద్యమకారులు తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో మరింత జాప్యం చేయకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.22వ రోజు రిలే నిరాహార దీక్షలకు ముఖ్య అతిథులుగా టీడీపీ అల్వాల్ సర్కిల్ ఇన్‌చార్జి పిట్ల రామకృష్ణ ముదిరాజ్, మల్కాజ్‌గిరి పార్లమెంటరీ సభ్యుడు బిగ్గుల్ల శ్రీనివాస్, అల్వాల్ డివిజన్ ప్రెసిడెంట్ ఆర్. నర్సింగ్ రావు పాల్గొని ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు.ఈరోజు దీక్షలో అంబర్‌పేట విద్యార్థి నాయకుడు నిఖిల్, వెంకటరాజు, అనిల్ రాజ్ పాల్గొన్నారు.కార్యక్రమంలో పటోళ్ల సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, ముత్యాలు, అనంతుల సంతోష్, శేరుపల్లి మల్లేష్, నగేష్, రమేష్ తదితరులు పాల్గొని ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు.తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, వారి డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# బిగ్‌బాస్కెట్ రైడర్ల పేఅవుట్ పెంచాలి

**ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**



**ఎల్బీనగర్, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** బిగ్‌బాస్కెట్ డెలివరీ రైడర్ల పేఅవుట్‌ను గతంలో మాదిరిగా కొనసాగించి, వారి సమస్యలను పరిష్కరించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. గురువారం గడ్డిఅన్నారం డివిజన్‌లోని గడ్డిఅన్నారం చౌరస్తా వద్ద బిగ్‌బాస్కెట్ రైడర్లు చేపట్టిన ఆందోళనలో ఆయన పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైడర్లు మాట్లాడుతూ.. రోజుకు 14 నుంచి 16 గంటల పాటు ఎండ, వర్షం, ట్రాఫిక్‌ను ఎదుర్కొంటూ పనిచేస్తున్నప్పటికీ తగిన పారితోషికం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఒక్కో ఆర్డర్‌కు రూ.25 పేఅవుట్ చెల్లించేవారని, ప్రస్తుతం దానిని రూ.15కు తగ్గించారని తెలిపారు. పేఅవుట్‌ను పెంచాలని కోరినందుకు సుమారు 50 మంది రైడర్ల ఐడీలను బ్లాక్ చేశారని పేర్కొన్నారు. రైడర్ల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని ఒక్కో ఆర్డర్‌కు కనీస బేస్ పేఅవుట్‌ను రూ.25గా కొనసాగించాలని, బ్లాక్ చేసిన ఐడీలను వెంటనే పునరుద్ధరించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి బిగ్‌బాస్కెట్ స్టోర్ ఇన్‌చార్జి పాషాను పిలిపించి రైడర్ల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి తెలిపారు. రైడర్ల సమస్యలపై ఉన్నతస్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, గండి సన్నీ యాదవ్, రమణారెడ్డి, శివరాం తదితరులు పాల్గొన్నారు.

# సీఎంసీ కూల్చివేతల చర్యలు అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్

సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు జోన్లలో అనధికార నిర్మాణాలను గుర్తించి, భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించేందుకు సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగించాయి.

**గురువారం చేపట్టిన చర్యల్లో:**

12 అనధికార నిర్మాణాలు గుర్తింపు

14 కూల్చివేతలు చేపట్టారు.జోన్‌ల వారీగా కూల్చివేతలు, శేరిలింగంపల్లి జోన్ -- 5,



కూకట్‌పల్లి జోన్ -- 4,కుత్బుల్లాపూర్ జోన్ -- 5 మూడు జోన్లలో సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగిస్తున్నాయి. భవన నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టడంపై దృష్టి సారిస్తున్నారు. గుర్తించిన ప్రతి కేసును నిర్దేశిత విధానం ప్రకారం పరిశీలించి, అవసరమైన తదుపరి చర్యలు చేపట్టనున్నారు. అనధికార నిర్మాణాలను నియంత్రించేందుకు క్షేత్రస్థాయి తనిఖీలు, ఫాలోఅప్ చర్యలు నిరంతరం కొనసాగించనున్నారు.

# సమస్యలపై సమరం... కలానికి సత్కారం

**దార్ల శ్రీనివాస్ ను వరించిన కళాసేవా ప్రతిభ అవార్డు-2026**

**25 ఏళ్ల జర్నలిజం ప్రస్థానానికి దక్కిన గౌరవం**

**అబ్దుల్లాపూర్ మెట్టు, అక్టోబర్ 08 ( ప్రజాజ్యోతి ):** ప్రజా సమస్యలే అజెండాగా... బాధితుల గొంతుకే తన కలంగా మార్చుకుని గత 25 ఏళ్లుగా జర్నలిజం రంగంలో కొనసాగుతున్న సీనియర్ జర్నలిస్ట్ దార్ల శ్రీనివాస్ కు మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. సమాజంలో నెలకొన్న సమస్యలను తన వార్తా కథనాల ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో పాటు, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి కళాసేవా ప్రతిభా అవార్డు--2026తో సత్కరించారు.

హైదరాబాద్‌లోని అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ 24వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఆలూరి విల్సన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రచయిత, వ్యాఖ్యాత శోభన్‌బాబు, విశిష్ట అతిథులు, సినీ నటులు డాక్టర్ చింతకుంట మాణిక్‌రావు, సముద్రుడు మూవీ హీరో రమాకాంత్, సంస్థ ప్రతినిధులు, పలువురు ప్రముఖుల చేతుల మీదుగా దార్ల శ్రీనివాస్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.సమస్య పరిష్కారం అయ్యేవరకు వెన్ను చూపని నైజం ఆయన సొంతం

రెండు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న దార్ల శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లో నివసిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం వార్తా కథనాలు రాస్తున్నారు. రహదారులు, డ్రైనేజీ, విద్య, పారిశుద్ధ్యం, ప్రజా సౌకర్యాలు ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలతో పాటు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన వార్తల ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ఆయన జర్నలిజం ప్రస్థానంలో ప్రత్యేకతగా నిలుస్తోంది. సమాజంలో ఎక్కడ సమస్య కనిపించినా దానిని అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు సమస్య పరిష్కారం అయ్యేవరకు తన వంతు కృషి చేయాలని తపనతో ఆయన పని చేస్తున్నారని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. జర్నలిజాన్ని కేవలం వృత్తిగా కాకుండా సామాజిక బాధ్యతగా భావిస్తూ ప్రజల పక్షాన నిలవడం ఆయనకు ఈ పురస్కారం దక్కడానికి ప్రధాన కారణాలలో ఒకటిగా వారు పేర్కొన్నారు.

**వరుసగా ప్రతిష్టాత్మక పురస్కారాలు**

దార్ల.శ్రీనివాస్ జర్నలిజం రంగంలో అందిస్తున్న సేవలకు ఇప్పటికే పలు పురస్కారాలు లభించాయి 2025 సంవత్సరంలో సికింద్రాబాద్ లోని క్లాసికల్ గార్డెన్లో ఉగాది పురస్కారం అందుకున్నారు. అదే ఏడాది సెప్టెంబర్ లో శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో విశ్వకర్మ ఐకాన్ జాతీయ గౌరవ పురస్కారం అందుకున్నారు. అనంతరం 2026 సంవత్సరంలో వరంగల్ లో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం అందుకున్నారు. తాజాగా ప్రజా సమస్యలపై ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా కళాసేవ ప్రతిభ అవార్డు- 2026 లభించడం ఆయన 25 ఏళ్ల జర్నలిజం ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచింది.ప్రజా సమస్యల్ని వెలికితీయడంలో దార్ల శ్రీనివాస్ కృషి అభినందనీయం ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ 25 ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో కొనసాగడం సాధారణ విషయం కాదన్నారు. జర్నలిజం వృత్తి కత్తి మీద సాము లాంటిదని వార్తలు సేకరణ కోసం పగలు రాత్రి అనే తేడా లేకుండా పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నో ఆటుపోట్లు సవాళ్లు అడ్డంకులను అధిగమిస్తూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో దార్ల శ్రీనివాస్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమాజంలో సమస్యలను గుర్తించి వాటిపై వార్తలు వ్రాస్తూ ప్రజలకు అధికార యంత్రాంగానికి మధ్య వారధిగా నిలుస్తున్న దార్ల శ్రీనివాస్ కు తమ చేతులమీదుగా పురస్కారం అందించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో జర్నలిజం రంగంలో మరింతగా రాణించి మరిన్ని



పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

**కళా సామాజిక సేవలకు వేదికగా ఆలూరి సంస్థ**

ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ కలలు సాహిత్యం సామాజిక సేవా రంగాల్లో సేవలందిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడంలో తనదైన పాత్ర పోషిస్తున్న సంస్థ 24వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన పలువురికి పురస్కారాలు అందజేయడం ద్వారా వారి సేవలకు గుర్తింపు కల్పించింది. ఈ వేదికపై దార్ల శ్రీనివాస్ కు కళాసేవ ప్రతిభ అవార్డు -2026 అందించడం ఆయన 25 ఏళ్ల జర్నలిజం ప్రస్తానానికి ప్రజా సమస్యలపై సాగిస్తున్న నిరంతర కలం పోరాటానికి మరో గౌరవ గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా దార్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు డాక్టర్ ఆలూరి విల్సన్ వెలుగులోకి రాని ఎందరో కళాకారులను తమ సంస్థ ద్వారా వారి కళలను గుర్తించి కళాకారులను వెలుగులోకి తీసుకు వస్తున్న వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ పురస్కారం అందుకోవడం తనపై మరింత బాధ్యతను పెంచిందని, ఇదే స్ఫూర్తితో సమాజంలో నెలకొన్న సమస్యలపై తన కలంతో నిరంతరం పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.

# షాబాద్ లో ఘోర రోడ్డు ప్రమాదం

లారీ ఢీకొని 11 ఏళ్ల బాలుడు మృతి

తండ్రికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు





**షాబాద్ అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి )** నాగర్‌గూడ గ్రామానికి చెందిన వడ్డే రాజు తన 11 ఏళ్ల కుమారుడు తనుష్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై షాబాద్ నుంచి నాగర్‌గూడ వైపు వెళ్తుండగా గురువారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తిరుమల వైన్స్ ఎదురుగా ఉన్న రోడ్డుపై వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని లారీ (నంబర్ ఎపీ 88 వీ 2085) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడు తనుష్ లారీ వెనుక చక్రాల కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వడ్డే రాజు రోడ్డుకు ఎడమ వైపున పడిపోవడంతో గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గాయపడిన వడ్డే రాజును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో జరిగినట్లు సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు, లారీ డ్రైవర్ నిర్లక్ష్యం తదితర అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# మహిళ మృతి.. ఆత్మహత్యగా అనుమానం



**చేవెళ్ల, అక్టోబరు 08 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల గ్రామంలోని రెడ్డి కాలనీలో ఓ మహిళ ఉరి వేసుకున్న ఘటనలో చికిత్స పొందుతూ మృతిచెందింది. పోలీసుల వివరాల ప్రకారం.. బండారి స్నేహలత (29) ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తున్నారు. బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఆమె బెడ్‌రూమ్ తలుపు లోపలి నుంచి గడియ పెట్టుకుని ఉండటాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు. కిటికీలోంచి చూడగా సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకున్న స్థితిలో కనిపించారు. వెంటనే తలుపు పగులగొట్టి ఆమెను కిందకు దించి చికిత్స కోసం శంకర్‌పల్లి లలిత ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో నానక్‌రామ్‌గూడలోని కాంటినెంటల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 1.15 గంటలకు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. స్నేహలతకు సుమారు తొమ్మిదేళ్ల క్రితం వివాహం కాగా, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆమెకు తరచూ ఫిట్స్/మూర్ఛ రావడంతో వైద్య చికిత్స పొందుతూ మందులు వాడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కారణంగా మానసికంగా ఆందోళనకు గురై ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని వారు అనుమానం వ్యక్తం చేశారు. ఆమె మృతిపై ఎవరిపైనా అనుమానం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. ఘటనపై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కొత్త సీసీ రోడ్డుపై తప్పని తిప్పలు

పైకి లేచిన మ్యాన్‌హోల్ మూతలు.. నడిరోడ్డుపైనే పార్కింగ్

రాకపోకలకు ఇబ్బందులు





**చేవెళ్ల అక్టోబర్ 08(ప్రజా జ్యోతి):** రంగారెడ్డి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన విశాలమైన సీసీ రోడ్డు అందుబాటులోకి రావడంతో రాకపోకలు సులభమవుతాయని స్థానికులు భావించారు. అయితే రోడ్డుపై నెలకొన్న కొన్ని సమస్యలు ప్రస్తుతం ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. కొత్తగా వేసిన సీసీ రోడ్డుపై మ్యాన్‌హోల్ మూతలు రోడ్డు స్థాయికి మించి పైకి ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో అవి కనిపించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కొందరు వాహనాలను నడిరోడ్డుపైనే పార్కింగ్ చేస్తుండటంతో విశాలమైన రోడ్డు ఉన్నా రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు దారి ఇరుకుగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. మ్యాన్‌హోల్ మూతలను రోడ్డు స్థాయికి సరిచేయడంతో పాటు నడిరోడ్డుపై వాహనాల పార్కింగ్‌ను నియంత్రించాలని వారు కోరుతున్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**బషీరాబాద్ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి**




ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేశామని బషీరాబాద్ ఎస్ఐ విఠల్ తెలిపారు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నము వీర్‌సెట్టి పల్లి వాగు నుండి దామర్ చెడ్ గ్రామానికీ అక్రమంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఈసుక తరలిస్తున్న ట్రాక్టశీర్ 1) బి ఆర్ నెంబర్ టీఎస్34ఎ 5910 డ్రైవర్ మైశ్యాప్ప తండ్రి బిచ్చప్ప గ్రామం: గోనూర్ తాండూర్ మండల్ కు చెందిన ఇసుక ట్రాక్టర్ బషీరాబాద్ వద్ద స్వాదిన పర్చుకోని పోలీస్ స్టేషన్ తారలించి కేసు నమోదు చేశామని బషీరాబాద్ ఎస్ఐ విఠల్ తెలిపారు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు.

# మొబిలిటీ సింపోజియం--2026

# ప్రజా రవాణా పట్టణ చలనశీలతపై చర్చ

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** బెంగళూరులో నిర్వహించిన మొబిలిటీ సింపోజియం--2026లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పాల్గొన్నారు.గ్రేటర్ బెంగళూరు అథారిటీ చీఫ్ కమిషనర్, అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తో కలిసి పట్టణ ప్రజా రవాణా సామర్థ్యం, భవిష్యత్ అవసరాలు, స్థిరమైన మరియు ప్రతిఘటనాత్మక పట్టణ చలనశీలతపై జరిగిన ప్యానెల్ చర్చలో పాల్గొన్నారు. బెంగళూరు,హైదరాబాద్,అహ్మదాబాద్ నగరాల్లో ప్రజా రవాణా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడంపై చర్చ జరిగింది. బస్సులు, మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థల విస్తరణతో పాటు నడక, సైక్లింగ్ మౌలిక వసతుల అభివృద్ధి, వివిధ రవాణా మార్గాల మధ్య మెరుగైన సమన్వయం, ఫస్ట్ మైల్--లాస్ట్ మైల్ కనెక్టివిటీ వంటి అంశాలపై నగరాల అనుభవాలను పంచుకున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో కేవలం రవాణా మౌలిక వసతులను పెంచడం మాత్రమే కాకుండా,ప్రజలు తమ ఇళ్ల నుంచి కార్యాలయాలు,ఇతర గమ్యస్థానాలకు వెళ్లే రోజువారీ ప్రయాణాన్ని మరింత సులభంగా, విశ్వసనీయంగా, అందుబాటులో ఉండేలా మరియు ప్రతికూల పరిస్థితులను తట్టుకునే విధంగా ప్రజా రవాణా వ్యవస్థలను




రూపొందించాల్సిన అవసరంపై చర్చించారు. పట్టణాల్లో ప్రజా రవాణా సామర్థ్యాన్ని వేగంగా పెంచడం, బస్సు సేవలను మరింత సమర్థవంతంగా, విశ్వసనీయంగా మార్చడం, నడక మరియు సైక్లింగ్ మౌలిక వసతులను మెరుగుపరచడం, మెట్రో,సబర్బన్ రైలు, బస్సు వ్యవస్థల విస్తరణలో ఎదురయ్యే సవాళ్లపై కూడా ప్యానెల్‌లో చర్చ జరిగింది.పట్టణాల అభివృద్ధికి




అనుగుణంగా ప్రజా రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు, సంస్థలు, కార్పొరేట్ రంగం,పౌరుల భాగస్వామ్యం అవసరమనే అంశంపై నగరాల అనుభవాలు,ఆలోచనలను పరస్పరం పంచుకునేందుకు ఈ సింపోజియం ఒక వేదికగా నిలిచింది.

# చెత్త వాహనం శబ్దంపై గొడవ

పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి

**బోయిన్ పల్లి, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** చెత్త తరలించే వాహనం శబ్దంతో ఇబ్బందిగా ఉందంటూ పారిశుద్ధ్య కార్మికురాలితో వాగ్వాదానికి దిగిన ఓ వ్యక్తి ఆమెపై దాడికి పాల్పడిన ఘటన మారేడుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లాల్బజార్‌కు చెందిన చంద్రకళ, అడ్డగుట్టకు చెందిన శకుంతల కంటోన్మెంట్ బోర్డు పారిశుద్ధ్య విభాగంలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారు.గత నెల 29న ఐదో వార్డు పరిధిలోని సింహపురి కాలనీలో వీరిద్దరూ అంతర్గత రహదారిని



శుభ్రం చేస్తున్నారు. అదే సమయంలో కాలనీలో నివసించే శివశంకర్ అక్కడికి వచ్చి చెత్త తరలించే వాహనం శబ్దంతో ఇబ్బందిగా ఉందంటూ చంద్రకళతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం ఆమెపై చేతులతో పిడిగుద్దులతో దాడి చేశాడు.ఈ విషయాన్ని గమనించిన కాలనీ వాచ్‌మన్ అడ్డుకునేందుకు ప్రయత్నించగా శివశంకర్ అతనిపైనా దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై బాధితురాలు అదే రోజు మారేడుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**. కుటుంబ కలహాలతో మానసిక పరిస్థితి సరిగా లేదని..**

దర్యాప్తులో భాగంగా నిందితుడి కుటుంబ పరిస్థితి, ప్రవర్తనపై పోలీసులు ఆరా తీశారు.కుటుంబ కలహాల కారణంగా శివశంకర్ గత కొద్దిరోజులుగా మానసికంగా ఇబ్బందుల్లో ఉన్నట్లు, మద్యం సేవిస్తూ ఇంట్లోనే ఉంటున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు ఎస్పై సంధ్య తెలిపారు. అంతేకాకుండా ఎవరినీ ఇంట్లోకి అనుమతించకుండా ఉంటున్నట్లు చెప్పారు. నిందితుడిని ఒకట్రెండు రోజుల్లో అరెస్టు చేస్తామని ఎస్సై వెల్లడించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI

# సురంగల్ 300 కుటుంబాలకు తాగునీటి కష్టాలు

**ప్రభుత్వం ఆదుకోలేక వాటర్ ఎయిడ్ ఇండియాను ఆశ్రయించిన కౌన్సిలర్ శ్రీధర్**
**జల్ సంకల్ప్‌తో నీటి సంరక్షణపై అవగాహన**
**సురంగల్ 14వ వార్డ్ కౌన్సిలర్ శ్రీధర్**



**మొయినాబాద్ :అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు క్వార్టర్స్‌లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. సుమారు 200 నుంచి 300 కుటుంబాలు నివసిస్తున్న ఈ ప్రాంతంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందకపోవడంతో వార్డు కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ వాటర్ ఎయిడ్ ఇండియా సంస్థను ఆశ్రయించారు. వార్డులో బోరు, మోటారు ఏర్పాటు చేయడంతో పాటు కొత్త పైప్‌లైన్ నిర్మించి ప్రతి ఇంటికీ తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంస్థ ప్రతినిధులను కోరారు. 14వ వార్డులో గతంలో నిర్మించిన 20 వేల లీటర్ల చిన్న గ్రౌండ్ వాటర్ ట్యాంక్ మాత్రమే ఉందని, ఓవర్‌హెడ్ ట్యాంక్ లేకపోవడంతో ఇళ్లకు నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని కౌన్సిలర్ తెలిపారు. నీటి సమస్యతో మహిళలు, వృద్ధులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తాగునీటి సమస్యతో పాటు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, సరైన రహదారులు లేకపోవడం, ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం, చెట్ల పొదలు పెరిగిపోవడంతో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొదలు, చెత్తాచెదారం కారణంగా నిత్యం పాములు, తేళ్లు ఇళ్లలోకి వస్తున్నాయని కౌన్సిలర్ శ్రీధర్ తెలిపారు. ఇటీవల 15 రోజుల క్రితం ఒక వ్యక్తిని పాము కరవడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించాల్సి వచ్చిందని చెప్పారు. తాను స్వయంగా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వార్డులో పర్యటిస్తున్న సమయంలోనే తన కళ్ల ముందే పాము కనిపించిందని తెలిపారు. దీంతో ప్రజలు ప్రాణభయంతో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు సమస్యల పరిష్కారం కోసం తాను ఎన్నికైన నాటి నుంచి సొంతంగా ఎస్టిమేషన్లు తయారు చేయించి అధికారులను, ప్రజాప్రతినిధులను, ఎమ్మెల్యే, మంత్రులను కలిసి విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని కౌన్సిలర్ పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లోనూ పలుమార్లు సమస్యలను ప్రస్తావించినట్లు తెలిపారు. అయినప్పటికీ నిధుల కొరత కారణంగా పనులు చేపట్టలేకపోతున్నారని అధికారుల నుంచి సమాధానం వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో వార్డు ప్రజలతో కలిసి వాటర్ ఎయిడ్ ఇండియా ప్రతినిధులను క్వార్టర్స్‌కు ఆహ్వానించి సమస్యలను వివరించారు. బోరు, మోటారు ఏర్పాటు చేసి, కొత్త పైప్‌లైన్ ద్వారా సుమారు 300 కుటుంబాలకు నిత్యం తాగునీరు అందేలా సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన వాటర్ ఎయిడ్ ఇండియా సంస్థ వార్డులో 'జల్ సంకల్ప్' పేరుతో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నీటిని పొదుపుగా వినియోగించాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో వాటర్ ఎయిడ్ ఇండియా నెట్‌వర్క్ ఆర్గనైజర్ ఎండీ వాహెద్, ఎలుగని అశోక్ గౌడ్, ఎలుగని లోకేష్ గౌడ్, పాశం బాలరాజ్, సోమ రమేష్ యాదవ్, చాకలి హరి, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు,

# డ్రీమ్ వ్యూ కాలనీ డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**20 లక్షలతో 300 మీటర్ల డ్రైనేజ్ పైప్‌లైన్ ఏర్పాట**
**ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న వసంత్ నగర్ డివిజన్ డ్రీమ్ వ్యూ కాలనీ ప్రజలకు శుభవార్త.**





**కూకట్పల్లి అక్టోబర్ 8(ప్రజాజ్యోతి)** గత పది సంవత్సరాలుగా డ్రైనేజ్ సమస్యలు, దుర్వాసన, దోమల బెడదతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తమ సమస్యలను తెలియజేసినప్పుడు వారి బాధను చూసి ఎంతో ఆవేదన కలిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాలనీవాసులు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ ని కలిసి సమస్యను వివరించగా, వెంటనే స్పందించి సంబంధిత ఎచ్ ఎం డబ్ల్యూ ఎస్ మరియు ఎస్ బి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. కాలనీ ప్రజల సమక్షంలోనే అధికారులతో కలిసి డ్రైనేజ్ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించిన బండి రమేష్ , సుమారు 20 లక్షల వ్యయంతో 300 మీటర్ల డ్రైనేజ్ పైప్‌లైన్ ఏర్పాటు చేసేలా అధికారులతో సమన్వయం చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం కాలనీ పెద్దలు శ్రీ తాతినేని రవి నిరంతరం బండి రమేష్ కార్యాలయాన్ని సందర్శిస్తూ సమస్యను వివరించడంతో పాటు, పైప్‌లైన్ ఏర్పాటుకు అవసరమైన మార్గదర్శకత్వం మరియు సమన్వయంలో కీలకంగా సహకరించారు. ప్రజల సమస్యను ఎచ్ ఎం డబ్ల్యూ ఎస్ మరియు ఎస్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కారం దిశగా కృషి చేసిన టీ పి సి సి వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ పనికి సహకరించిన ఎచ్ ఎం డబ్ల్యూ ఎస్ మరియు ఎస్ బి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ పెద్దలు మరియు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తున్న సందర్భంగా వసంత్ నగర్ డివిజన్ డ్రీమ్ వ్యూ కాలనీ ప్రజలు కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పరిహారం ఇవ్వకున్న భూములు ఇవ్వాల్సిందే

**రైతులపై పోలీసుల బలవంత జులుం**
**పరిహారం ఇవ్వకుండానే రోడ్డు నిర్మాణం రైతుల నిరసన**
**రైతులను అరెస్టు చేసిన మీర్ఖాన్ పేట పోలీసులు**
**అధికారుల పోలీసుల తీరు చట్ట వ్యతిరేకమే**
**ఫార్మాసిటీ ఉద్యమ సమన్వయకర్త కవుల సరస్వతి**




**యాచారం, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వకుండానే భూములు లాక్కునేలా అధికారులు పోలీసులు రైతులపై బలవంతంగా జులుం చేస్తున్నారని రైతులు తమ గోడును వెల్లబుచ్చారు. మేడిపల్లిలో పరిహా ఇవ్వకుండా రోడ్డు నిర్మిస్తున్నందుకు నిరసనగా రైతులు ముత్యాల మహిపాల్ రెడ్డి, విస్లావత్ నందు తమ సొంత భూమిలోనే టెంటు వేసుకొని నిరసనకు దిగారు. మేడిపల్లిలో సర్వే నం 202 లో అసైన్మెంట్ ఎకరా 39 గుంటల భూమి గుండా రోడ్డు నిర్మిస్తున్నారు. అయితే ఈ క్రమంలో ఇరువురు రైతులు పరిహారం ఇవ్వకుండానే తమ భూముల్లో రోడ్డు ఎలా వేస్తారని అధికారుల తీరును పోలీసుల తీరును ప్రశ్నించారు. రైతులు పోలీస్ స్టేషన్కు రావాలని పోలీసులు బలవంతంగా దబాయించారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పోలీస్ స్టేషన్కు వచ్చేది లేదని ఇక్కడే న్యాయం జరగాలని రైతులు ససేమిరా కదలలేదు. దీంతో ఉన్న పోలీసులు చేసేదేమీ లేక అదనపు పోలీసు బలగాలను మోహరింపజేసి మీర్ఖాన్ పేట పిఎస్ కు తరలించారని రైతులు మండిపడ్డారు. పూచికత్తులతో తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకొని తమను వదిలారని చెప్పారు.

**అధికారుల పోలీసుల తీరు చట్ట వ్యతిరేకమే**

అధికారులు, పోలీసులు చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. అసైన్మెంట్, పట్టా భూమి ఏదైనా రైతులు నిరసన తెలుపుకునే హక్కు రాజ్యాంగం ఇచ్చింది. రైతులు నిరసన వ్యక్తం చేస్తుంటే చట్టవ్యతిరేకంగా పోలీసులు వ్యవహరించారు. మళ్లీ నిరసన చేస్తే పిఎస్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని పోలీసులు బెదిరించడం ఏమిటి.? రైతులకు నోటీసులు ఇవ్వకుండా బలవంతంగా లాక్క పోవడం ముమ్మాటికి తప్పే. ఏ భూములు సేకరించొద్దని కూలీల స్టే ఉంది. పూర్తిగా సర్వే చేశాకే వారికి పునరావాసం కల్పించాలని ధర్మాసనం స్టే పొడిగించింది. దుర్మాసనం స్టే తో ఎటువంటి పనులు చేయడానికి వీలు లేదు.

**ఫార్మాసిటీ ఉద్యమ సమన్వయకర్త కవుల సరస్వతి**

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి




**తలకొండపల్లి సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తలకొండపల్లి సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ... పడకల్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పడకల్,లింగరావుపల్లి, రామకృష్ణాపురం, దేవునిపడకల్,పెద్దూర్ తండా,వెంకటాపూర్ తండా గ్రామాలకు ఆల్వాల్ 132 కేవీ నుంచి విద్యుత్ సరఫరా అవుతోందని,ఒక్క ఫీడర్ పైనే 6 పంచాయతీల లోడ్ ఉండటంతో రోజుకు 10 నుంచి 15 సార్లు ట్రిప్ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం వరి పంట గింజ పట్టే దశలో ఉందని,సరైన సమయంలో నీరు అందకపోతే పంట దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు.వెంటనే ఆల్వాల్ ఫీడర్ పై లోడ్ తగ్గించి,నాణ్యమైన 3 ఫేస్ కరెంటును నిరంతరం అందించాలని కోరారు.అలాగే పత్తి రైతుల సమస్యను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.దసరా పండుగ ఖర్చుల నిమిత్తం తొలి పంటను తెస్తున్న రైతులకు సీసీఐ కొనుగోలు కేంద్రం లేకపోవడంతో ప్రైవేటు దళారులు క్వింటాలుకు రూ.1500 నుంచి రూ.2000 తక్కువకు కొని రైతులను మోసం చేస్తున్నారని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉందని నిరూపించేలా వెంటనే సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని,సీసీఐ అధికారులతో మాట్లాడి కొనుగోలు కేంద్రం త్వరగా ప్రారంభమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు కేశవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్,కాంగ్రెస్ నేతలు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,కాకి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చుక్కాపూర్ ఎస్సీ కాలనీకి మహర్దశ రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**తలకొండపల్లి,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిష్కారం చూపారు.కల్వకుర్తి ఎమ్మెల్యే సహకారంతో విబి రాంజీ (ఎన్ఆర్ఈజీఎస్) పథకం కింద రూ.5 లక్షల నిధులు మంజూరయ్యాయి.దీంతో గురువారం మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య నాయకులతో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ పనులను వార్డు సభ్యులు కాడిగ లావణ్యచంద్రకుమార్ చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ...గతంలో బురదమయంగా ఉండే కాలనీ రోడ్డు ఇప్పుడు సీసీ రోడ్డుతో అందంగా మారనుందని అన్నారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి,ప్రతి వీధిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా,గ్రామ పేదలకు మొదటి విడతగా 30 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించారని, రెండవ విడతలో మరో 30 ఇళ్లు మంజూరు చేయించి నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తారని తెలిపారు.గ్రామ అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యేకి గ్రామం తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్నమోని లావణ్యశ్రీను,కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి కాగుల కుమార్ యాదవ్,వార్డు సభ్యులు దుర్గాపురం శివుడు,వంగూరి మల్లేష్,కాడిగ రాకేష్,కాలూరి మల్లేష్,కంఠం శివజ్యోతి శేఖర్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,మాజీ ఉపసర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి,మాజీ వార్డు మెంబర్ కాలూరి నరసింహ,కాలూరి రామచంద్రి,ఆర్టిసి డ్రైవర్ మల్లయ్య,కడారి పర్వతాలు,దొడ్డి శ్రీశైలం,గండికోట శ్రీకాంత్,దాసరి విష్ణు,దాసరి ఆనంద్,దుగ్గపురం రఘు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి రైల్వే స్టేషన్ లో గంజాయి స్వాధీనం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా లింగంపల్లి రైల్వే స్టేషన్ లో ఆర్ పి ఎఫ్ అధికారులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.సికింద్రాబాద్ నుంచి వస్తున్న రైలులో తనిఖీలు నిర్వహించగా 10 కేజీల గంజాయి లభించింది.అక్రమంగా రవాణా చేస్తున్న అబ్దుల్ జబ్బర్ అన్సారి ని అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రైల్వే పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అభివృద్ధి పనులతో సమస్యల పరిష్కారం

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**




**ఉప్పల్,అక్టోబర్ 8,( ప్రజా జ్యోతి ):** అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయిస్తూ పనులను చేపడుతున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని సాకేత్ ఎక్స్ టెన్షన్ లో డ్రైనేజీ పనులకు రూ.6.92 లక్షల నిధులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. గురువారం సాకేత్ ఎక్స్ టెన్షన్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరు పత్రాలను అందజేశారు.అదే విధంగా వంపుగూడలోని రెడ్డి కాలనీ లోనూ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.22.56 లక్షల నిధులను సైతం పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. రెడ్డి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి డివిజన్ అధ్యక్షులు శ్రీహరి టిల్లు యాదవ్ , ప్రభు గౌడ్ ప్రకాష్ రెడ్డి,సీనియర్ నాయకులు నాగ శేషు, దాండ్ల మురళి,నాగరాజు,మల్లారెడ్డి బాబురావు , విటల్ నాయక్ శ్రీకాంత్ గౌడ్, ఇతరులు పాల్గొన్నారు,

# టీబీ కేసులు లేని గ్రామంగా యెన్కెపల్లి

**పీహెచ్‌సీ అవార్డు అందజేసిన అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి**

**అవార్డు అందుకున్న యెన్కెపల్లి 11వ వార్డు కౌన్సిలర్ మద్యపాగు మహేష్**




**మొయినాబాద్: అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామం టీబీ (క్షయవ్యాధి) రహిత గ్రామంగా గుర్తింపు పొందింది. 2024--2025 సంవత్సరంలో గ్రామంలో ఒక్క టీబీ కేసు కూడా నమోదు కాకపోవడంతో అధికారులు యెన్కెపల్లిని ఒక సంవత్సరం కాలానికి టీబీ ఫ్రీ గ్రామంగా ప్రకటించారు. ప్రజల్లో టీబీపై అవగాహన కల్పించడం, ఆరోగ్య సిబ్బంది నిరంతర పర్యవేక్షణ, వ్యాధి నియంత్రణ చర్యలు చేపట్టడం ద్వారా ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా యెన్కెపల్లి పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కు అవార్డు లభించింది. ఈ అవార్డును అదనపు కలెక్టర్ శ్రీమతి డాక్టర్ కిరణ్మయి అందజేశారు. యెన్కెపల్లి 11వ వార్డు కౌన్సిలర్ మద్యపాగు మహేష్ పీహెచ్‌సీ తరపున అవార్డును స్వీకరించారు. గ్రామాన్ని టీబీ రహితంగా ఉంచేందుకు ఆరోగ్య శాఖ సిబ్బంది చేస్తున్న కృషిని అదనపు కలెక్టర్ అభినందించారు. టీబీ లక్షణాలు కనిపించినప్పుడు ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. వ్యాధిని ముందుగా గుర్తించి వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవడం ద్వారా టీబీ వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. యెన్కెపల్లి గ్రామం టీబీ రహితంగా కొనసాగేందుకు ప్రజలు ఆరోగ్య శాఖకు సహకరించాలని కోరారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**ఎంపీ వేం నరేందర్‌రెడ్డి వినతి**

**ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్,అక్టోబర్ 8, ప్రజా జ్యోతి** :వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో కాంట్రాక్టు పద్దతిలో పని చేస్తున్న బోధనేతర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు.గురువారం పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో కాంట్రాక్టు పద్దతిలో పని చేస్తున్న బోధనేతర ఉద్యోగులు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు బోధనేతర ఉద్యోగుల సమస్యలను పరమేశ్వర్‌రెడ్డి ఎంపీ వేం నరేందర్‌రెడ్డికి వివరించారు,విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది నియామక సమయంలో వీరి యొక్క అనుభవాన్ని, సేవలను గుర్తించి కాంట్రాక్టు బోధనేతర ఉద్యోగులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి రెగ్యులర్ చేసేలా చూడాలన్నారు. ఇదే కాకుండా వీరందరికీ కూడా టైం స్కేల్ ప్రయోజనాలను అమలు చేయాలని కోరారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వైదయ బీమా సౌకర్యాన్ని కల్పించాలన్నారు.



# అనుటెక్స్ నూతన షోరూం ప్రారంభం...

**జూబ్లీహిల్స్,అక్టోబర్8(ప్రజాజ్యోతి)** : కుటుంబ ఫ్యాషన్ విభాగంలో విశ్వసనీయ బ్రాండ్‌గా పేరొందిన అనుటెక్స్ నూతన షోరూంను ఘనంగా ప్రారంభించింది. సినీ నటి నిధి అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షోరూంను ప్రారంభించారు. 1970లో ప్రారంభమైన అనుటెక్స్ ఐదు దశాబ్దాలకు పైగా నాణ్యత, విశ్వసనీయత, అందుబాటు ధరలకు ప్రాధాన్యమిస్తూ వినియోగదారుల ఆదరణ పొందుతోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం నగరంలోని పలు ప్రాంతాలలో షోరూంలను నిర్వహిస్తోందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. శ్రీనివాస్, నాగేష్, రాజశేఖర్ మాట్లాడుతూ అనుటెక్స్ మరింత విస్తరణ దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.

ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్లు

ఒక చీర కొనుగోలు చేస్తే అదే ధర గల మరో చీర కేవలం రూ. 1కే

రూ. 4,999 విలువైన కొనుగోలుపై ఉచిత వెండి నాణెం

రూ. 7,999 విలువైన కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం

రూ. 1,499కు పైగా కొనుగోలుపై ఉచిత బహుమతులు



# సమయపాలన పాటించని రెవెన్యూ అధికారులు..దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు

**తలకొండపల్లి,అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం తారస్థాయికి చేరింది.ఉదయం 10:30 గంటలకు విధులకు హాజరు కావాల్సిన అధికారులు 11:30 గంటలైనా కార్యాలయానికి రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య ఆరోపించారు.గురువారం ఉదయం భూమి రికార్డులు,కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం 20 మందికి పైగా రైతులు,మహిళలు కార్యాలయం వద్దకు వచ్చారని,అయితే 11 గంటలైనా తహసీల్దార్ కుర్చీతో పాటు పలువురు సిబ్బంది కుర్చీలు ఖాళీగా దర్శనమివ్వడంతో వారు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చిందని వెంకటయ్య పేర్కొన్నారు.ఈ విషయంపై 11:00 గంటలకు కార్యాలయానికి వచ్చిన తహసీల్దార్ కే.రమేష్ కూమార్ ను రైతు సంఘం నాయకుడు కానుగుల వెంకటయ్య ప్రశ్నించగా..మా ఇష్టం వచ్చిన టైంకు వస్తాం,నువ్వు ఎవరు అడగడానికి? రాత్రి 8:30 వరకు పని చేస్తున్నాం,నీ ఇష్టం వచ్చిన చోట చెప్పుకో,కావాలంటే ట్రాన్సఫర్ చేయించు అంటూ దురుసుగా,బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇచ్చారని వెంకటయ్య తెలిపారు.ఒకవైపు ప్రభుత్వం ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆదేశిస్తుంటే,తలకొండపల్లి మండలంలో మాత్రం అధికారులు సమయపాలన పాటించకపోవడం విమర్శలకు దారితీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వృద్ధులు,మహిళలు తదితర సర్టిఫికెట్ల కోసం రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేదని స్థానికులు వాపోతున్నారని ఆయన వెల్లడించారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఆర్డీవోలు తలకొండపల్లి రెవెన్యూ కార్యాలయంపై ప్రత్యేక దృష్టి సారించి,ఆకస్మిక తనిఖీలు చేపట్టి,సమయపాలన పాటించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కానుగుల వెంకటయ్య డిమాండ్ చేశారు.



# బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**తలకొండపల్లి,అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు,ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కల్వకుర్తి నియోజకవర్గంలో ఘనంగా,ఆనందంగా,సురక్షితంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు.బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం,విద్యుత్,రహదారులు,తాగునీరు,భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "బతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదు..తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు.మన సంస్కృతి,మన సంప్రదాయం,మన ప్రకృతితో ముడిపడిన పండుగ బతుకమ్మ పండుగను గుర్తు చేశారు.ప్రతి ఆడబిడ్డ ఆనందంగా..ప్రతి కుటుంబం సంతోషంగా..ప్రతి గ్రామం సురక్షితంగా బతుకమ్మ జరుపుకునేలా ప్రజా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది" అని తెలిపారు.

**అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు:**

మున్సిపల్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్,పోలీస్,రెవెన్యూ అధికారులు,గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు,కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.



# ఘనంగా దుర్గామాత ఆగమనం

**చిల్కానగర్ చౌరస్తాలో పాల్గొన్న నాయకులు**

**సంఘీ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలు**



**ఉప్పల్,అక్టోబర్ 8, ప్రజాజ్యోతి:** చిలకనగర్ చౌరస్తాలో దుర్గామాత ఆగమనం మల్లికార్జున్ నగర్ కాలనీ బిజెపి సీనియర్ నాయకులు సంఘీ స్వామి యాదవ్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్, జల్లి మోహన్, అశోక్ చారి, బిజెపి పార్టీ నాయకులు గోనే శ్రీకాంత్ ముదిరాజ్, బాలచందర్, పాల్వంచ విట్టల్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొంపల్లి బాలరాజు ముదిరాజ్,బూర్గుల రమేష్ గౌడ్, నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, మల్లికార్జున్ నగర్ కాలనీ అసోసియేషన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన ఉపాధ్యాయుని కుటుంబానికి పిఆర్టియు టిఎస్ చేయూత



**యాచారం, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడి కుటుంబీకులను పిఆర్టియు టిఎస్ సంఘం పరామర్శించి ఓదార్చింది. మల్కిస్గూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఉపాధ్యాయ సర్దుబాటులో భాగంగా చౌదర్పల్లి ప్రాథమిక పాఠశాలకు వెళ్తూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మస్కు సంతోష్ కుమార్ మృతి చెందాడు. మృతునికి పీఆర్టియు టీఎస్ సంఘం సభ్యత్వం ఉండడంతో సంఘం కుటుంబానికి అండగా నిలిచింది. సంఘం సంక్షేమ నిధి నుంచి రూ. లక్ష చెక్కును ఆయన భార్య వరలక్ష్మికి అందజేశారు. మున్ముందు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,అక్టోబర్ 8, ప్రజాజ్యోతి** :గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాప్రా మున్సిపల్ ఆఫీస్ (కాప్రా సర్కిల్ ఆఫీస్)లో డీసీ నిత్యానంద ఆధ్వర్యం లో నిర్వహించిన ముఖ్యమైన సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. డిప్యూటీ కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో నాచారం డివిజన్ కి చెందిన అన్ని స్థాయిల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన సన్నాహకాలు, క్షేత్రస్థాయి సమన్వయం, ఓటర్లతో సంప్రదింపులు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై నాయకులతో చర్చించారు.గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలు మరియు అభిప్రాయాలను తెలుసుకుని సంబంధిత అంశాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. సమావేశంలో అన్ని స్థాయిల పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహకాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# బీజేవైఎం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పద్మ అనిల్ ముదిరాజ్



**తలకొండపల్లి,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తలకొండపల్లి మండలానికి చెందిన యువ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్ నియమితులయ్యారు.బీజేపీ జాతీయ నాయకులు,జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి సిఫార్సుతో,రాష్ట్ర నాయకత్వం ఈ నియామకం చేపట్టిందని వారు పేర్కొన్నారు.గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ,యువతను పార్టీ వైపు ఆకర్షించడంలో అనిల్ ముదిరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు.ఈ సందర్భంగా పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి పెద్ద బాధ్యత అప్పగించిన బీజేపీ జాతీయ నేత తల్లోజు ఆచారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే బీజేపీ జిల్లా అధ్యక్షులు నరేందర్ రావుకి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నరేష్ కి,పార్టీ సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లాలో బీజేవైఎం బలోపేతానికి,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని,ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.యువమోర్చా జిల్లా కమిటీకి ఎన్నికైన మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అనిల్ ముదిరాజ్ నియామకం పట్ల తలకొండపల్లి మండల బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్





**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** వయోవృద్ధుల అనుభవాలు, వారి సేవలు భావితరాలకు ఎంతో విలువైనవని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా గురువారం వికారాబాద్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.. వయోవృద్ధుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వయోవృద్ధులకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైద్య సేవలు, ఇతర సౌకర్యాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వయోవృద్ధుల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు, సమాజం వయోవృద్ధుల పట్ల గౌరవం, ఆప్యాయతతో వ్యవహరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి మాట్లాడుతూ.. వయోవృద్ధులైన తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకునేందుకు వయోవృద్ధుల చట్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వయోవృద్ధుల జీవనభృతి, భూములకు సంబంధించిన సమస్యలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వయోవృద్ధులను అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్, డీడబ్ల్యూఓ కాంతారావు, అదనపు డీఆర్డీఓ నర్సింలు, జిల్లా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి జానకి, శ్వేతారెడ్డి, భాగ్యలక్ష్మి, యోగ గురువు అనంతయ్య, రెడ్‌క్రాస్ సభ్యులు సత్యనారాయణ, రిటైర్డ్ జడ్జి వయోబ్రహ్మ, సంబంధిత శాఖల అధికారులు, వయోవృద్ధుల సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్లంతా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్08(ప్రజా జ్యోతి):** అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కోరారు. గురువారం ఆయన తన సతీమణితో కలిసి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు నమోదును ఆఫ్‌లైన్ విధానంలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య ప్రక్రియలో గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. సంబంధిత గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉండి, 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ లేదా సమానమైన అర్హత పూర్తి చేసిన వారు ఓటు నమోదుకు అర్హులని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఓటు నమోదు కోసం ఫారం-18 దరఖాస్తును పూర్తి చేసి, అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత ఈఆర్వో/ఏఈఆర్వో కార్యాలయంలో సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్నికల సేవల అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఎంఆర్ఓ/ఈఆర్వో కార్యాలయంలో దరఖాస్తు సమర్పించి, తమ నమోదు ప్రక్రియ పూర్తయిందో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. అలాగే ఇప్పటికే తమ పేరు ఓటరు జాబితాలో నమోదై ఉందో లేదో కూడా ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి గ్రాడ్యుయేట్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటరుగా నమోదు చేసుకోవాలని డాక్టర్ మెతుకు ఆనంద్ పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు 13 వరకు అవకాశం

**వికారాబాద్, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026- 27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు కొనసాగుతున్నాయని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ అనంత పద్మనాభ డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రం నిర్వాహకులు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ జి. రామచంద్రయ్య, అధ్యయన కేంద్ర సమన్వయకర్త సి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. బీఏ, బీకాం, బీఎస్సీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు అక్టోబర్ 13, 2026 చివరి తేదీ అని తెలిపారు. ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్ లేదా 10o2 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో పాటు సమాన అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9182758406, 9440512625 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# టోర్నమెంట్ టైటిల్‌ను గెలుచుకున్న నరేష్ గొట్టె



**ఖైరతాబాద్ ,అక్టోబర్8(ప్రజాజ్యోతి ) :** తెలంగాణకు చెందిన నరేష్ గొట్టె, హైటెక్ సిటీలోని గేమ్ ఎక్స్‌ట్రీమ్‌లో సౌత్ జోన్ టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్ టైటిల్‌ను గెలుచుకున్నాడని టోర్నీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు గేమ్‌ల మొత్తం పిన్‌ఫాల్ ఆధారంగా జరిగిన ఫైనల్‌లో, ఎనిమిదో సీడ్ నరేష్ మొదటి గేమ్‌లో టాప్ సీడ్ నవీన్ సిద్ధంపై 180 – 148తో 32 పిన్‌ల ఆధిక్యం సాధించాడని అన్నారు. రెండో గేమ్‌లో నవీన్ 173 -- 158తో పోటీని గట్టిగా ఇచ్చినప్పటికీ ఆ లోటును పూడ్చలేకపోయాడని అన్నారు. చివరికి నరేష్ 338 --321తో 17 పిన్‌ల తేడాతో విజయం సాధించి, ఎనిమిదో సీడ్ స్థానం నుంచి టైటిల్ వరకు అద్భుత ఆటను పూర్తి చేశాడని పేర్కొన్నారు. – తుది స్థానాల్లో నవీన్ సిద్ధం రెండో స్థానంలో నిలిచాడు. తమిళనాడుకు చెందిన మహిపాల్ సింగ్ మూడో స్థానం, ఆనంద్ బాబు నాలుగో స్థానం సాధించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గౌతమ్ అభిలాష్ ఐదో స్థానం, ఆదిత్య వర్మ (తెలంగాణ) ఆరో స్థానం, కర్ణాటకకు చెందిన షణ్ముగానంద ఏడో స్థానం, పార్థిబన్ (తమిళనాడు) ఎనిమిదో స్థానంలో నిలిచారన్నారు.

# నిరుద్యోగులకు శుభవార్త..25వ సారి జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఐక్యత ఫౌండేషన్

**తలకొండపల్లి/ఆమనగల్లు,అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25వ మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఇప్పటివరకు 24 జాబ్ డ్రైవ్ ల ద్వారా వేలాది మంది యువతీ,యువకులకు వివిధ ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించామని,ఈ 25వ డ్రైవ్ లో మరింత మందికి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.ముఖ్యంగా మహిళలకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఎలక్ట్రానిక్ రంగంతో పాటు ఇతర ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు లభిస్తాయని,ఎంపికైన వారికి పిఎఫ్, ఈఏస్ఐతో పాటు ఉచిత బస్సు,ఉచిత భోజన వసతి వంటి సౌకర్యాలు కంపెనీలే కల్పిస్తాయని తెలిపారు.18 నుండి 32 సంవత్సరాల వయస్సు గల 10వ తరగతి,ఇంటర్, ఐటిఐ,డిప్లొమా,డిగ్రీ అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈనెల 13న మంగళవారం ఉదయం 9:00 గంటలకు ఆమనగల్ పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో హాజరుకావాలని తెలిపారు.వివరాల కోసం 9848244199,9640822603, 9440231537 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# పుట్టినరోజు వేడుకలు.. సేవా కార్యక్రమాలతో

డ్వాక్రా మహిళలకు ఫ్యాన్లు, కుర్చీలు.. విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు





**చేవెళ్ల, అక్టోబరు 8 (ప్రజా జ్యోతి):** పుట్టినరోజు అంటే హంగామా.. కేక్‌కటింగ్, వేడుకలకే పరిమితం కాకుండా.. సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచారు చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులు. ఆమె కుమారుడు ప్రణవ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులు, డ్వాక్రా మహిళలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టారు. చేవెళ్లలోని డ్వాక్రా సంఘానికి సీలింగ్ ఫ్యాన్లు, కుర్చీలు అందజేయడంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కేసారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమతా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారిలో ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. తన కుమారుడి పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పుట్టినరోజు వేడుకలను పార్టీలు, పబ్బులకు పరిమితం చేయకుండా సమాజానికి, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం మంచి సంప్రదాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, మూడవత్ కృష్ణ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు శశికళ, మున్సిపల్ ఆర్‌పీలు రాణి, విజయ, స్వరూప, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ మార్గదర్శకత్వంలో పొలంబడి శిక్షణ



**యాచారం, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** తులే ఖుర్దులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలంబడి శిక్షణలో క్షేత్ర ప్రదర్శనలో అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సూ=×) శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు పలు సాంకేతిక సూచనలు అందజేశారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ మరియు ఉద్యాన పంటల్లో రబీ సీజన్‌కు ఎల్నినో ప్రభావం, అనుకూలమైన పంట రకాలు, వాటి ఎంపిక, సాగు పద్ధతులు, చీడపీడలు, తెగుళ్ల నివారణ, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించారు. అనంతరం శాస్త్రవేత్తలు రైతుల పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. వరి పంటలో అక్కడక్కడా బ్యాక్టీరియా ఆకు ఎండ తెగులు లక్షణాలను గుర్తించి, తెగులు మరింత వ్యాప్తి చెందకుండా తాత్కాలికంగా యూరియా వినియోగాన్ని నిలిపివేయాలని సూచించారు. లీటరు నీటికి 0.5 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీ రవినాథ్, వ్యవసాయ విస్తరణ అధికారి గురు ప్రసాద్, సర్పంచ్ అంజోజి రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దేవినవరాత్రుల ఆగమనం

ప్రత్యేక పూజల లో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,అక్టోబర్ 8, ప్రజాజ్యోతి:** యువ నాయకులు, ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లో నిర్వహించిన పలు అమ్మవారి దేవి శరన్నవరాత్రి వేడుకల ఆగమనం కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకట్ రెడ్డి నగర్ రామ్ రెడ్డి నగర్ ఓల్డ్ రామంతపూర్ వాసవి నగర్ రామంతపూర్ ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ పటేల్ తో పాటు స్థానిక నాయకులు, మిత్రులు అశోక్ సింగ్, హరీష్, అంబటి ప్రభాకర్, సునీల్ కుమార్ మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉప్పల ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన మిన్నాల ఎల్లమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్,మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ మానవత్వం చాటుకున్నారు.తన ముఖ్య అనుచరుడు మోకురాల అశోక్ గౌడ్ ద్వారా సమాచారం తెలుసుకుని వెంటనే స్పందించారు.మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.3వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి,అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మోకురాల ఆంజనేయులు గౌడ్,ఎదుల శరత్ చంద్ర,ఎదుల అనిల్,బొంబాయి రాజు,రవి రాజు,బొర్ర వసంత్ కుమార్,మిన్నాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ చంద్రశేఖర్



**తలకొండపల్లి,అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడిగా గట్టు ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ నియమితులయ్యారు.బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేందర్ గౌడ్ సూచన మేరకు జిల్లా నాయకత్వం ఈ నియామకం చేపట్టింది.చంద్రశేఖర్ గత కొంత కాలంగా పార్టీ కోసం చేస్తున్న కృషి,దళిత వర్గాల్లో పార్టీ బలోపేతానికి చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు,జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి పార్టీ కాంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ లు బుధవారం గట్టుఇప్పలపల్లి సర్పంచ్ చంద్రశేఖర్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ...పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని,ఎస్సీ వర్గాల సంక్షేమం కోసం,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు,నాయకులు మంట వెంకటేష్,రామకృష్ణ,పడకల్ ఉప సర్పంచ్ దేవేందర్,యాదగిరి,కె.శ్రీను,దండు శీను తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎల్‌లో రాజ్‌పుతానా రాయల్స్ శుభారంభం



**హైదరాబాద్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :** ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాజ్‌పుతానా రాయల్స్ శుభారంభం చేసిందని నిర్వాహకులు, భారత ఆర్చరీ సంఘం ప్రతినిధులు తెలిపారు. గురువారం హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో జరిగిన తొలి మ్యాచ్‌లో పృథ్వీరాజ్ యోధాస్‌పై 5–3తో విజయం సాధించినట్లు చెప్పారు. రాజ్‌పుతానా తరఫున ఓజస్ దియోతలే, ఎల్లా గిబ్సన్, మేటే గజోజ్, అంకితా భకత్ రాణించగా, పృథ్వీరాజ్ తరఫున అభిషేక్ వర్మ, మథియాస్ గ్రాండే, ఆండ్రియా బెసెర్రా పోరాడారని పేర్కొన్నారు. భారత ఆర్చరీ సంఘం ఆధ్వర్యంలోని లీగ్‌లో 6 జట్లు, 48 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, అక్టోబర్ 18న టైటిల్ ఫైట్ జరగనుందని తెలిపారు.

# టీజీఎస్‌ఆర్టీసీ ఎన్నికలపై అధికారులతో సమీక్ష



**మేడిపల్లి, అక్టోబర్ 8 ( ప్రజా జ్యోతిప్రతినిధి):** రానున్న టీజీఎస్‌ఆర్టీసీ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు మేడిపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం ఉదయం 11 గంటలకు జరిగిన సమావేశంలో చెంగిచెర్ల డిపో మేనేజర్ స్వాతి, ఉప్పల్ డిపో మేనేజర్ రామ్‌మోహన్, వర్క్‌షాప్ వర్క్స్ మేనేజర్ జకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు మరియు పనితీరు, ఓటర్ల వివరాలు, వివిధ కార్మిక సంఘాలతో సమన్వయం, ఎన్నికల సమయంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టి, పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు సూచించారు.

# చేతికొచ్చే పంటకు కరెంటు కష్టాలు..!

**విద్యుత్ కోతలతో వాడిపోతున్న పంటలు -రోడ్డెక్కిన అన్నదాతలు**
**కేరెల్లిలో వందలాది రైతుల ఆందోళన..!**
**వికారాబాద్- తాండూర్ ప్రధాన రహదారి దిగ్బంధం**
**కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు.. రైతులకు ఎమ్మార్పీఎస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మద్దతు**





**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 08(ప్రజా జ్యోతి):** చేతికొచ్చే పంటను కాపాడుకునేందుకు అన్నదాత కరెంటు కోసం రోడ్డెక్కాడు. పెట్టుబడులు పెరిగినా వెనుకడుగు వేయకుండా సాగు చేసిన రైతుకు ఎరువుల కొరత, నకిలీ ఎరువులు, పెరిగిన పురుగుమందుల ధరలు, ఎల్ నినో లాంటి ప్రకృతి వైపరీత్యాలు వెంటాడుతుండగా.. ఇప్పుడు విద్యుత్ కోతలు మరో పిడుగులా మారాయి. అరకొర విద్యుత్ సరఫరాతో పంటలకు సకాలంలో నీరు అందక పొలాలు వాడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ వందలాది మంది రైతులు గురువారం ధారూర్ మండలం కేరెల్లిలో రోడ్డెక్కారు. వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్- తాండూర్ ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయి లారీలు, బస్సులు, ఇతర వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. పంటలు ఎండిపోతున్నాయి : తరచూ విద్యుత్ అంతరాయాలు, లో- వోల్టేజీ కారణంగా వ్యవసాయ మోటార్లు సరిగా పనిచేయడం లేదని రైతులు తెలిపారు. మోటార్లు దెబ్బతినడంతో అదనపు ఖర్చులు వస్తున్నాయని, కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక పంటలకు నీరు పెట్టేందుకు రాత్రింబవళ్లు ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు కళ్లముందే వాడిపోతుంటే తట్టుకోలేకే రోడ్డుపైకి వచ్చామని రైతులు పేర్కొన్నారు. రైతులకు నాయకుల మద్దతు: రైతులు చేపట్టిన ఆందోళనకు ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆనంద్, బీఆర్ఎస్ యువ నాయకులు, కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించి విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



వ్యవసాయానికి సరిపడా నాణ్యమైన విద్యుత్ అందించి రైతుల పంటలను కాపాడాలని, తరచూ ఏర్పడుతున్న అంతరాయాలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

# మన అంగన్వాడి - మన బాధ్యత

**బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి**
**అంగనివాడి కేంద్రాలు అందించే బాలామృతం పోషకారాన్ని వినియోగించుకోవాలి**
**గర్భిణీలకు బాలింతల చిన్నపిల్లలకు ఆరోగ్యం సమగ్ర అభివృద్ధి పై అవగాహన**
**ఏసీడీపీఓ శ్రీలక్ష్మి**





**బషీరాబాద్ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవల్గా రైతు వేదికలో గురువారం మన అంగన్వాడి మన బాధ్యత అనే ప్రధాన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంలో ఏసీడీపీఓ, సూపర్వైజర్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్, మాట్లాడుతూ మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9వ పోషణ్ మాహ్ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం "మన అంగన్వాడీ -- మన బాధ్యత" అనే ప్రధాన థీమ్‌తో సెప్టెంబర్ 9వ తేదీ నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

ఈ కార్యక్రమాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులు, కిశోర బాలికలకు పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యం మరియు పిల్లల సమగ్ర అభివృద్ధిపై అవగాహన కల్పించబడుతోంది.ఒక స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు ఉండే మొదటి 1,000 రోజులు పిల్లల శారీరక, మానసిక మరియు మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమైన కాలమని ఈ సందర్భంగా వివరించారు.

గర్భిణీ స్త్రీలు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం, కుటుంబ సభ్యులు వారికి తగిన మద్దతు అందించడం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్య సిబ్బంది సూచనలు పాటించడం అవసరమని తెలిపారు.బిడ్డ పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు వయస్సుకు తగిన కాంప్లిమెంటరీ ఫీడింగ్ ప్రారంభించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే బాలామృతం వంటి పోషకాహారాన్ని సరైన విధంగా వినియోగించుకోవాలని తెలిపారు.పిల్లలకు జంక్ ఫుడ్‌కు బదులుగా ఇంట్లో తయారు చేసిన పోషకాహారాన్ని అందించడం, మొబైల్ ఫోన్లు మరియు టెలివిజన్ చూపిస్తూ ఆహారం తినిపించే అలవాటును తగ్గించడం, ఇతర పిల్లలతో కలిసి ఆడుకుంటూ, ఆనందంగా ఆహారం తీసుకునేలా ప్రోత్సహించడం అవసరమని పేర్కొన్నారు.పోషకాహారం అంటే కేవలం కడుపు నిండా తినడం మాత్రమే కాదని, రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలు, పప్పులు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు, పాలు మరియు ఇతర పోషక పదార్థాలను చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవచ్చని తెలిపారు.అలాగే, పరిశుభ్రత కూడా పోషణలో ముఖ్యమైన భాగమని, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన నీటిని ఉపయోగించడం, ఇంటి పరిసరాలు మరియు అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచడం అవసరమని వివరించారు. ఆరోగ్యకరమైన తల్లి -- ఆరోగ్యకరమైన బిడ్డ -- ఆరోగ్యకరమైన కుటుంబం -- ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి పోషకాహారం ఎంతో కీలకమని, "మన అంగన్వాడీ -- మన బాధ్యత" అనే భావనతో ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ శ్రీలక్ష్మి, నవల్ గా సర్పంచ్, భోజనాయక్ తండ సర్పంచ్, హంక్యా నాయక్ తండ సర్పంచ్, సూపర్వైజర్లు జ్యోతి, రాణి , పోషణ అభియాన్ కోఆర్డినేటర్, పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్లు బాలమణి శశికళ రామంజమ్మ సుమలత లలిత కళావతి వాణిశ్రీ శోభారాణి రమాదేవి కావేరి లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# హత్య, దొంగతనం కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**రూ.10 వేల జరిమానాతో పాటు దొంగతనం కేసులో మూడేళ్ల కఠిన కారాగార శిక్ష**

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** 2021లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న హత్య, దొంగతనం కేసులో ప్రధాన నిందితుడు మాల కిష్టయ్య అలియాస్ కిష్టప్పకు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి లాల్‌సింగ్ శ్రీనివాస్ నాయక్ జీవిత ఖైదు విధించారు. హత్య నేరానికి రూ.5 వేల జరిమానా, దొంగతనం నేరానికి మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు మరో రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. 2021 ఫిబ్రవరి 25న అలంపల్లి--గిరెట్లపల్లి గ్రామాల సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కన ఉన్న మామిడి తోట ప్రాంతానికి మిట్టకోడి అమృతమ్మను నిందితుడు మాల కిష్టయ్య తీసుకెళ్లాడు. అక్కడ ఆమెకు మద్యం తాగించి, బంగారు, వెండి ఆభరణాలను దొంగిలించే ఉద్దేశంతో దాడికి పాల్పడ్డాడు. ఆమె ప్రతిఘటించడంతో నోటికి గుడ్డ కట్టి, దుస్తులతో మెడను బిగించి, రాయితో ముఖం, చేతులపై దాడి చేసి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అనంతరం ఆమె వద్ద ఉన్న బంగారు చెవి కమ్మలు, బంగారు గుండ్లు, వెండి కాలి ఉంగరాలను అపహరించినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. అమృతమ్మ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించగా, మరుసటి రోజు రైల్వే బ్రిడ్జి సమీపంలోని మామిడి తోటలో ఆమె మృతదేహం లభించింది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 79/2021 కింద హత్య, దొంగతనం కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అనంతరం పోలీసులు నిందితుడిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, నేరం రుజువు కావడంతో న్యాయస్థానం హత్య నేరానికి జీవిత ఖైదు, రూ.5 వేల జరిమానా; దొంగతనం నేరానికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధించింది. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన దర్యాప్తు అధికారి జి. రాజశేఖర్, ప్రస్తుత ఎస్‌హెచ్ఓ కె. రఘుకుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దౌస్, సీడీఓలు జి. మాణిక్ ప్రభు, ఎల్. నరేందర్, బ్రీఫింగ్ ఆఫీసర్ ఎస్ఐపీ అనిత, పీడీజే



కోర్టు లైజన్ అధికారి ఏఎస్సై చంద్రశేఖర్‌తో పాటు కేసు విచారణలో సహకరించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ అభినందించారు. నేరస్తులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా శాస్త్రీయ ఆధారాలతో పకడ్బందీ దర్యాప్తు, నాణ్యమైన ఛార్జ్‌షీట్‌ల దాఖలు ద్వారా బాధితులకు న్యాయం అందించడమే జిల్లా పోలీసుల లక్ష్యమని ఎస్పీ తెలిపారు.

# ఎఫ్ఎల్ఎన్ సెల్‌లో డిప్యూటేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా విద్యాశాఖ అధికారి**

వికారాబాద్: జిల్లా ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) సెల్‌లో డిప్యూటేషన్‌పై పనిచేసేందుకు అర్హత, ఆసక్తి కలిగిన ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. సమగ్ర శిక్ష, తెలంగాణ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఒక ఎల్ఎఫ్ఎల్, ముగ్గురు ఎస్‌జీటీలు, ఒక ఉర్దూ మాధ్యమ ఎస్‌జీటీ (జిల్లా ఉర్దూ సమన్వయకర్త) పోస్టులకు డిప్యూటేషన్‌పై నియామకాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఎస్‌జీటీలుగా కనీసం 10 సంవత్సరాల బోధనా అనుభవం, జిల్లా స్థాయిలో విద్యా నాణ్యత మెరుగుదల కార్యక్రమాల్లో అనుభవం, ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాల్లో కనీసం ఐదేళ్ల రిసోర్స్ పర్సన్ అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పాఠ్యపుస్తకాలు, మాడ్యూల్స్, అకాడమిక్ కార్యక్రమాల రూపకల్పనతో పాటు బోధనా విధానాలు, డిజిటల్ అక్షరాస్యత, డేటా విశ్లేషణ, మూల్యాంకన రూపకల్పనపై నైపుణ్యం ఉండాలని సూచించారు. ఎంపికైన ఉపాధ్యాయులు పాఠశాలలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్ అమలును పర్యవేక్షించడం, విద్యార్థుల అభ్యసన ఫలితాల డేటాను విశ్లేషించడం, ఉపాధ్యాయ శిక్షణలకు సహకరించడం, మండల--క్లస్టర్ స్థాయిలో అకాడమిక్, సాంకేతిక సహకారం అందించడం వంటి బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. అర్హులైన ఉపాధ్యాయులు నిర్ణీత నమూనాలో తమ దరఖాస్తులను వికారాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అక్టోబర్ 12వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు.

# నాగారం గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆవేదన

పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు.. విద్యుత్ వృథాపై అధికారుల నిర్లక్ష్యం!



**ధారూర్, అక్టోబర్ 08( ప్రజా జ్యోతి):** మండలం నాగారం గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ వృథాను అరికట్టాల్సిన అధికారులు, పగటి సమయంలో కూడా వీధి దీపాలు వెలుగుతున్న విషయాన్ని పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను నాగారం లైన్ మెన్, సబ్‌స్టేషన్ సిబ్బంది, సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి పలుమార్లు తీసుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాకపోవడంతో విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి పగలు వెలుగుతున్న వీధి దీపాలను నియంత్రించాలని, విద్యుత్ వృథాను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చలాన్‌ఫైన్ తేడాలపై 16 మంది కోర్టు కానిస్టేబుల్స్‌కు మెమోలు, సస్పెండ్

**చలాన్లలో తేడాలపై సీపీ సీరియస్**

**రామగుండం :** కోర్టు కానిస్టేబుల్స్‌కు సస్పెండ్, మెమోలు మంచిర్యాల జిల్లాకు చెందిన కొంతమంది కోర్టు కానిస్టేబుల్స్ పై జనవరి 2024 నుండి జూన్ 2026 వరకు పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో చలాన్,ఫైన్ విషయంలో ఆన్లైన్ ఆఫ్లైన్లో బారీ తేడాల నేపథ్యంలో రామగుండం సిపి 16 మంది కోర్టు కానిస్టేబుల్స్ కు కొందరి మెమో జారీ చేయ్యగా మరి కొందరిని సస్పెండ్ చేసినట్లు సమాచారం.

## డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం:

**మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్ :** కరీంనగర్ నగర ప్రజలకు సమస్యగా మారిన డంపింగ్ యార్డు సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. గురువారం 52వ డివిజన్‌లో పర్యటించిన ఆయన, క్రిస్టియన్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ సరిల్ల రాజకుమారి ప్రసాద్‌తో కలిసి రూ.24 లక్షల ఎస్ యుడిఎనిధులతో చేపట్టనున్న ఎస్ డబ్ల్యూజి డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. డంపింగ్ యార్డు ప్రక్షాళనకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా రూ.17 కోట్లు కేటాయించి, టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఈఎన్ సి అనుమతులు పొందినట్లు మేయర్ తెలిపారు. త్వరలో బయోమైనింగ్ పనులు ప్రారంభిస్తామని, యుసిఎఫ్ పథకం కింద మరో రూ.80 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. 52వ డివిజన్ అభివృద్ధికి యుఐడిఎఫ్ కింద రూ.1 కోటి కేటాయించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. నగరంలో బతుకమ్మ, దసరా, దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత మండప కర్ర పూజ

**ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన యాదగిరి సునీల్ రావు**

**కరీంనగర్ :** కరీంనగర్ సిటీ కాశ్మీర్ గడ్డ ప్రాంతంలోని ఫండస్ స్కూల్ కూడలిలో గణేష్ యూత్ మాజీ కార్పొరేటర్ టి.శ్రీదేవి- చంద్రమౌళి ఆధ్వర్యంలో దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా ప్రతిష్టించనున్న దుర్గామాత మండప నిర్మాణ పనులకు కర్ర పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలతో కర్ర పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫండస్ స్కూల్ యాజమాన్యం ప్రభాకర్ రెడ్డి, గణేష్ యూత్ ప్రతినిధులు శ్రీరామ్, రూపేష్, ఐలేని రాజశేఖర్ రెడ్డి, భాస్కర్, సంటి అశోక్, స్థానిక నాయకులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజం అందరి లక్ష్యం

**జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్జున్**

**మహబూబాబాద్ :** క్షయ రహిత సమాజమే అందరి లక్ష్యమని జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్జున్ అన్నారు. టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలో ని కాన్ఫరెన్స్ హాలులో అన్ని మండలాల ఎంపీడీవోలతో కలిసి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డ ఆవిష్కరించిన జోష్ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి టీబి కి అన్ని రకాల పరీక్షలు చికిత్స ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా లభిస్తుందని తెలిపారు. టీబీ వ్యాధి గ్రస్తులకు ప్రతి నెల ప్రభుత్వం ?1000 పోషక ఆహార నిమిత్తం అందిస్తుందని, ప్రతి ఒక్కరు టీబి పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు, అవగాహనతోనే టీబి అంతం చేయవచ్చని టిబి అంతం చేయడం కొరకు అందరు భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా టీబి రహిత గ్రామ పంచాయతీ లు గా ఎంపికైన 13 మంది సర్పంచులను సన్మానించడం జరిగింది . జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలను టీబి రహిత గ్రామపంచాయతీగా తీర్చడమే లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్పంచులు టీబి ముఖ్య సిబ్బంది పాల్గొన్నారు.